
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 04, డిసెంబర్ 2025 16 పేజీలు





# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**గరిడేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

హుజుర్నగర్ నియోజకవర్గంలో సర్పంచి ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు అందరూ సహకరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్

2వ పేజీలో..



# మిగిలింది.. పోలింగే..

- 143 గ్రామపంచాయతీ స్థానాలకు గాను 568 మంది అభ్యర్థులు రంగంలో..
- 1094 వార్డు స్థానాలకు గాను 2899 మంది అభ్యర్థులు పోటీలో..
- పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన
- గుర్తులను కేటాయించిన ఎన్నికల అధికారులు
- హోరా హోరీగా సాగుతున్న ఎన్నికల ప్రచారం
- ఏకగ్రీవమైన కొన్ని గ్రామపంచాయతీలు
- నమూనా బ్యాలెట్ పత్రాల ముద్రణలో నిమగ్నమైన అభ్యర్థులు
- పల్లెల్లో భరితంగా మారిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలు

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం

**యాదాద్రిభువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** పల్లె రాజకీయాల్లో హోరాహోరీ పోరుకు తెరలేచింది. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగియడంతో, ఎక్కడ చూసినా ఎన్నికల జ్వరం మరింత పెరిగింది. మూడురోజులుగా సాగిన తొలి విడత నామినేషన్‌ల గందరగోళం, లెక్కలు, సమీకరణాలన్నీ ముగియడంతో ఇప్పుడు అందరి కళ్ళూ ప్రచారంపై నిలిచాయి.

**143 సర్పంచ్ స్థానాలకు 568 మంది అభ్యర్థులు పోటీలో**

**1094 వార్డు స్థానాల గాను 2899 మంది అభ్యర్థులు పోటీలో...**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో తొలి విడత ఆరుమండలాల్లో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికఅధికారి, జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావుసారధ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్విడుదల చేశారు. తొలి విడత ఆలేరు మండలంలో16 గ్రామ పంచాయతీల గాను 55 మంది పోటీలో ఉండగా 140 వార్డు స్థానాలకు గాను ఆరు వార్డు స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 134 వార్డుల గాను 335 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.రాజాపేట మండలంలో 23 గ్రామ

2 లో..



2 లో..

# మూడో విడత నామినేషన్లు.. ప్రారంభం

- సూర్యాపేట జిల్లాలో 146, నల్లగొండ జిల్లాలో 269 గ్రామాల్లో నామినేషన్ల స్వీకరణ
- రెండో విడత నామినేషన్లను పరిశీలించిన అధికారులు
- నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు
- పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల వివరాలు 45 రోజుల్లో తెలియజేయాలి
- ఖర్చులను లెక్కించేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు
- గుర్తులు కేటాయించగానే ప్రచారం ముమ్మరం చేయనున్న అభ్యర్థులు
- గ్రామాల్లో వేడెక్కుతున్న రాజకీయాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)







# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ. ప్రభాతవార్త .డిసెంబర్03**

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన దివ్యంగ క్రీడల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీలలో దివ్యాంగులు క్రీడా స్ఫూర్తితో ఆడారని కలెక్టర్ అన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక సామర్థ్యాలు పెంపొందించుకోవడం తో పాటు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమాజంలోని అందరితోపాటు, దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని , ఇందుకుగాను విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్య అభివృద్ధి వంటి రంగాలలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూ

2 లో..

# మిగిలింది పోలింగ్ పర్వమే...

**(మొదటి పేజీ తరువాయి..)**

పంచాయతీలకుగాను 109 మంది పోటీలో ఉండగా 206 వార్డు స్థానాలకుగాను11 స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 195 వార్డులకు గాను 528 అభ్యర్థులు పోటీ పడుతున్నారు .యాదగిరిగుట్ట మండలంలో23 గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు గాను రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 21 గ్రామపంచాయతీలకు 63 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.198 వార్డు స్థానాలకు గాను 26 వార్డు స్థానాలు ఏకగ్రీవంగా మిగిలిన 172 వార్డులకు గాను 431 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు .ఆత్మకూరు మండలంలో 23గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకుగాను రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి మిగిలిన 21 గ్రామ పంచాయతీల గాను 60 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 192 వార్డు స్థానాలకు గాను 25 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 167 స్థానాల గాను 400 మంది అభ్యర్థులు వార్డు స్థానాలకు పోటీ పడుతున్నారు., బొమ్మల రామారం మండలంలో35 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 32 సర్పంచ్ స్థానాలకుగాను 134 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 284 వార్డు స్థానాలకుగాను51స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 233 వార్డు స్థానాలకు గాను 600 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు .తుర్కపల్లి మండలంలో 33గ్రామపంచాయతీ సర్పంచి ఎన్నికల కుగాను మూడు గ్రామపంచాయతీలు ఏకగ్రీ్నవ అయ్యాయి.మిగిలిన 30 గ్రామ పంచాయతీలకు గాను 142 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 266 వార్డు స్థానాలకు గాను 72 స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 193 వార్డు స్థానాలకు గాను 605 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. 153 సర్పంచ్‌స్థానాలకు 10 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి . మిగిలిన 143 గ్రామ పంచాయతీల గాను 568 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. అదే 1296వార్డు స్థానాలకు గాను 191 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 1094 వార్డు స్థానాలకు గాను 2899 మందిఅభ్యర్థులు పోటీ పడుతున్నారు.

**పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించిన అధికారులు...**

స్క్రూటినీ పూర్తికాగానే బుధవారం మండల ఎన్నికల నిర్వాహకులు అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేశారు. చివరి నిమిషం వరకు వార్డు స్థాయిలో వ్యాఖ్యలు, అభ్యంతరాలు, వెనక్కు తీసుకున్న నామినేషన్లు వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. కొందరు సీనియర్ నాయకులు అఫిడవిట్ల లోపాలతో ఔట్ కాగా, యువ నాయకులకు అవకాశం దొరికిన గ్రామాలు కూడా ఉన్నాయి.

**గుర్తుల కేటాయింపుతో అభ్యర్థులకు స్పష్టత..**

బుధవారం ఎన్నికల అధికారులు వార్డు వారీగా గుర్తులను కేటాయించారు. దీనితో అభ్యర్థులు తమ ప్రచార పత్రాల ముద్రణలో మరింత వేగం పెంచారు.ప్రచారం హోరాహోరీ..వార్డు సభ్యుల నుంచి సర్పంచ్ వరకూ ప్రతి పదవికి పోటీ భారీగా ఉండటంతో ప్రచారం వేడెక్కింది.బస్టాండ్ చౌరస్తాలు,గ్రామపంచాయతీ కూడలిలు, పల్లె వీధులు, అంగన్వడి కేంద్రాలకు సమీప ప్రాంతాల్లో ప్రచారసభలకు వేదికవుతున్నాయి. మద్దతుదారులు ఇంటింటికి తిరిగి ఓట్లకోసం అడుగుతున్నారు. ర్యాలీలు, మహిళా సమావేశాలు, ప్రతిఒక్కరూ ఓటర్లను ఆకర్షించేందుకు విభిన్న రకాల వ్యూహాలు ప్రయోగిస్తున్నారు.

**నమూనా బ్యాలెట్ పత్రాల ముద్రణలో అభ్యర్థుల పరుగులు...**

గుర్తులు తేలడంతో అభ్యర్థులు నమూనా బ్యాలెట్ పత్రాలు, స్టిక్కర్లు, ప్రచార పత్రాల ముద్రణలో నిమగ్నమయ్యారు. ఫోటో స్టూడియోలు, ప్రింటింగ్ ప్రెస్‌లు రాత్రింబగళ్లు పనిచేస్తున్నాయి.ఇది ఇలా ఉంటే ప్రత్యర్థి బలహీన ప్రాంతాలను గుర్తించి అక్కడే గట్టి ప్రచారం చేస్తూనేఓటర్లను ప్రభావితం చేసే కీలక వ్యక్తులతో రహస్యసమావేశాలుగ్రామ సంఘాల నిర్ణయాలను తమకు అనుకూలంగామార్చుకునే ప్రయత్నాలువలస వెళ్లిన ఓటర్లను సంప్రదించి తిరిగి గ్రామాలకురప్పించే ప్రయత్నాలుకొన్ని చోట్ల సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ సభ్యుల మధ్యాంతర్గత అసంతృప్తి బయటపడుతుండడంతో స్థానినాయకత్వం వాటిని శాంతింపజేయడానికి ప్రయత్నిస్తోంది. స్క్రూటినీ, నామినేషన్ ఉపసంహరణ తర్వాత అర్హులైన అభ్యర్థుల జాబితానుఅధికారికంగా ప్రకటించడంతో పలుచోట్ల ఆసక్తికసమీకరణాలు వెలుగులోకొచ్చాయి. గడచిన ఎన్నికల్లోఘర్షణాత్మకంగా జరిగిన పంచాయతీల్లో ఈసారి కొమ్ముఖాలు రంగంలోకి రావడం చర్చనీయాంశంగా మారింది.కుటుంబ రాజకీయాలు, సర్పంచ్ పదవి పైనా, వార్డ్‌మెంబర్ స్థాయిలోనూ బహిరంగంగా విభేదాలుబయటపడుతున్నాయి.కొన్ని పంచాయతీల్లో స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య పెరగడంస్థానిక పార్టీ నాయకత్వానికి చిక్కు ప్రశ్నగా మారింది. దీనివల్ల ఓట్లు చీలే అవకాశాలు ఉండటంతో ప్రధాన పార్టీఅభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

# నామినేషన్ల స్వీకరణ

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి మూడవ విడత నామినేషన్ల స్వీకరణ బుధవారం సూర్యాపేట, నల్లగొండ జిల్లాల్లో ప్రారంభమైంది. సూర్యాపేట జిల్లాలోని ఏడు మండలాల పరిధిలో 146 గ్రామ పంచాయతీల సర్పంచులకు 1318 వార్డు సభ్యుల స్థానాలకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ మేరకు 38 క్లస్టర్ గ్రామపంచాయతీలో నామినేషన్లను స్వీకరించారు. నల్లగొండ జిల్లాలోని 9 మండలాల పరిధిలో 269 గ్రామపంచాయతీల సర్పంచులకు 2306 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లను స్వీకరించారు. నల్గొండ జిల్లాలోని చందంపేట్, చింతపల్లి, దేవర కొండ, దిండి, గుడిపల్లి, గుర్రంపోడు, కొండమల్లేపల్లి, నేరేడు కొమ్ము, పెద్ద ఆడిచర్లపల్లి మండలాల పరిధిలోని గ్రామాలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించారు. నల్లగొండ జిల్లాలోని 10 మండలాల పరిధిలో రెండవ విడతలో 2418 వార్డులకు గాను 4180 నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా 280 గ్రామ పంచాయతీల సర్పంచుల స్థానాలకు 1177 నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం నామినేషన్లను పరిశీలించారు. సూర్యాపేట జిల్లాలోని ఎనిమిది మండలాల పరిధిలో 181 గ్రామపంచాయతీలలో సర్పంచ్ల స్థానాలకు రెండవ విడతలో 1447 నామినేషన్లను దాఖలు చేశారు. 1628 వార్డులకు గాను 4378 నామినేషన్లను దాఖలు చేయగా బుధవారం పరిశీలించారు. మూడో విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పరిశీలించారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి, పొనుగోడు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఎస్పీ నర్సింహతో కలిసి పరిశీలించారు. మూడవ విడతలో ఈనెల ఐదవ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లాలో ఐదు అంచల పటిష్ట భద్రతను ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ పూర్తి చేసిన తర్వాత గ్రామాల్లో బాణసంచా పేలుస్తూ డిజె సౌండ్ లతో ర్యాలీలు నిర్వహించకుండా ఆజ్ఞలు అమల్లో ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలోని నిడమనూరు, ముకుందాపురం గ్రామ పంచాయతీలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాల న్నారు. నామినేషన్ల కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలోని పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్నగర్, మఠంపల్లి, చింతలపాలెం, మేళ్లచెరువు మండలాలలో నామినేషన్లను మూడవ విడతలో స్వీకరించారు. మూడవ విడతలో మొదటి రోజు కావడంతో పెద్దగా నామినేషన్లు దాఖలు చేయలేదు. ఇది ఇలా ఉండగా మొదటి విడత, రెండవ విడతలో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు తమ అభ్యర్థిత్వం పార్టీ అధిష్టానాలు ఖరారు చేయడంతో ప్రచార రంగంలోకి దూకారు. పక్కా వ్యూహాలతో ప్రచారాన్ని చేపట్టారు. ఈ క్రమంలోనే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుల లెక్కలు 45 రోజుల్లో తెలియజేయాల్సి ఉంటుంది. నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు అభ్యర్థులు పెట్టిన ఖర్చు 3 విడతల్లో అధికారులు తనిఖీ చేస్తారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసిన 45 రోజుల్లోగా ఖర్చు వివరాలను సంబంధిత అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో వార్డు, సర్పంచు అభ్యర్థులకు నోటీసులు జారీ చేసి వారిపై అనర్హత వేటు వేస్తారు. దీంతో గెలుపొందిన అభ్యర్థులు తమ పదవులను కోల్పోవాల్సి వస్తుంది. నిరక్ష ్యల్ల వహిస్తే మూడు సంవత్సరాల పాటు ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదు. అందుకే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్ణయించిన నిబంధనల మేరకు 45 రోజుల్లోగా ఖర్చుల వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచ్ వార్డు అభ్యర్థుల ఖర్చుకు పరిమితి విధించారు. 2019 ఎన్నికల సందర్భంగా సకాలంలో లెక్కలు చూపించని 240 మందిని జిల్లాలో అనర్హులుగా ప్రకటించారు. అభ్యర్థుల ఖర్చులను ఎప్పటికప్పుడు సర్వే లెన్స్ బృందాలు ఎన్నికల వ్యయ పరిశీలకులు వీడియోలు ఫోటోల ద్వారా లెక్కిస్తారు. ప్రచార సామాగ్రికి ఎన్నికల సంఘం ముందుగానే ధరలు నిర్ణయించినందున దానికి అనుగుణంగా అభ్యర్థుల ఖర్చులు చెప్పాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతాలు తెరిచి దాని ద్వారానే లావాదేవీలు నిర్వహించాలి. వార్డు సభ్యుడుగా పోటీ చేసే అభ్యర్థి 30 వేల రూపాయలు, సర్పంచిగా పోటీ చేసే అభ్యర్థి 150000 రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఐదువేలకు పైగా జనాభా ఉంటే వార్డు సభ్యుడు 50వేల రూపాయలు సర్పంచి అభ్యర్థులు 2.50 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయవచ్చు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే సందర్భంలో ప్రచార ఖర్చును ఏ రూపంలో నిల్వ చేసుకున్నారు వివరాలను పేర్కొంటూ పత్రాలను రిటర్నింగ్ అధికారికి దాఖలు చేయాలి. సదరు అధికారి అందించిన పుస్తకాల్లో ప్రచార ఖర్చుల వివరాలను నమోదు చేస్తారు. నామినేషన్ దాఖలు చేసిన అప్పటినుండి పోలింగ్ ముగిసే వరకు అభ్యర్థుల ఖర్చుల వివరాలను మూడు దఫాలుగా తనిఖీ చేస్తారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తే ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసేందుకు వేచి చూస్తున్నారు. రెండవ, మూడో విడతలో నామినేషన్లు దాఖలు చేసిన వారు కొంత సమయం గుర్తుల కోసం వేచి చూడక తప్పదు. గ్రామాల్లో ఎన్నికల వాతావరణం రోజుకు రోజుకు వేడెక్కుతుంది. కొత్తగా వైన్స్ దుకాణాలు డిసెంబర్ 1న ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా కొత్తగా ప్రారంభించిన దుకాణాల వారికి మంచి గిరాకీ తగిలింది. సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి మండలంలో 26 గ్రామ పంచాయతీల సర్పంచ్ల స్థానాలకు 26 నామినేషన్లు దాఖలు అయ్యాయి. చింతలపాలెం మండలంలో 16 గ్రామ పంచాయతీల సర్పంచులకు 13 నామినేషన్లు వార్డు స్థానాలకు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. మఠంపల్లి మండలంలో 29 గ్రామపంచాయతీ సర్పంచ్ల స్థానాలకు 24 నామినేషన్లు 257 వార్డు సభ్యుల స్థానాలకు 36 నామినేషన్లు దాఖలు చేశారు. హుజూర్నగర్ మండలంలో సర్పంచ్ స్థానాలకు 9 నామినేషన్లు వార్డు సభ్యుల స్థానాలకు ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

**(మొదటి పేజీ తరువాయి..)**



డివిజన్లు, మండలాలలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరి స్తామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం బ్యాటరీ మోటార్ వెహికల్స్, పింఛన్లను ప్రభుత్వం ఇస్తున్నదని, దివ్యాంగుల ఇతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. దివ్యాంగులు బాగా చదువుకోవాలని, అన్ని రంగాలలో అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ పి. రమేష్,జిల్లా సంక్షేమ సంక్షేమ అధికారి కృష్ణవేణి,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి .డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిఇఓ బిక్షపతి, జిల్లా క్రీడలు, యువజన సేవల అధికారి అక్బర్ అలీ,సి డి పి ఓ హరిత తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

పవార్, ఎస్పీ నరసింహ కోరారు. మండలంలోని గడ్డిపల్లి, పొనుగోడు, గరిడేపల్లి పోలింగ్ స్టేషన్లను వారు పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం నుంచి శుక్రవారం వరకు హుజూర్నగర్ నియోజకవర్గంలోని 146 గ్రామపంచాయతీలకు, 1318 వార్డులకు, 38 క్లస్టర్ల పరిధిలో నామినేషన్స్ స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు ముందస్తుగా అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని, చివరి క్షణాల్లో ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ వేసే సమయంలో సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలని కోరారు. నామినేషన్ వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేయాలని చివరి రోజు ఎక్కువ మంది అభ్యర్థులు వచ్చి అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. గడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గడ్డిపల్లి, కుతుబ్ షాపురం, చిన్న గారకుంట తండా, వరికుంట, కొనుగోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో పొనుగోడు, రామచంద్రాపురం, అప్పన్నపేట, కోదండరాంపురం గ్రామపంచాయతీ సర్పంచులకు, వార్డు సభ్యులకు నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగిన పట్టిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలోనే వాహనాలను, ప్రజలను నిలిపివేసి అభ్యర్థితో కేవలం ముగ్గురు మాత్రమే నామినేషన్ వేసేందుకు అనుమతిస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది నేర చరిత్ర గల వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయటం జరిగిందని తెలిపారు. ప్రతి మండలంలో సమస్య ఆత్మక గ్రామాన్ని గుర్తించామని దానికి అనుగుణంగా అవసరమైన భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బైండోవర్ ఆయన వ్యక్తులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని వారికి రెండు నుంచి ఐదు లక్షల వరకు జరిమానా కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ జరిగేటప్పుడు, కౌంటింగ్ నిర్వహించేటప్పుడు పట్టిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని కౌంటింగ్ పూర్తి అయిన అనంతరం గ్రామాలలో బాణాసంచా పిలుస్తూ, డీజే సౌండ్ లతో ర్యాలీలు నిర్వహించడం వద్దని, వీటిపై నిషేధిత ఆత్మలు అమలులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో సరోజ, తాసిల్దార్ స్రవంతి, ఆర్వోలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అందుబాటులో నూతన అన్న ప్రసాద కేంద్రం

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిరంతరం అభివృద్ధి చెందుతూ, మరిన్ని సేవా కార్యక్రమాలను అమలు పరుస్తున్నది. ఈ అభివృద్ధి ప్రయాణంలో భాగంగా దేవస్థానంలో నూతనంగా నిర్మితమైన "శ్రీ శాంతా ఋష్యశృంగ అన్నప్రసాద కేంద్రం" పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాబడినది. భక్తులకు ఉచితంగా, పరిశుభ్రంగా, అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో అన్నప్రసాదాలను అందించేందుకు ప్రత్యేకంగా రూపకల్పన చేసిన ఈ కేంద్రాన్ని వేగేస్నా ఫౌండేషన్ వారు దాదాపు రూ.21 కోట్ల వ్యయంతో ఆధునిక వసతులతో నిర్మించారు. ఇందులో అత్యాధునిక కిచెన్ సదుపాయాలు, భారీ సామూహిక భోజన మండపం, వంట



సామగ్రి, హైజీనిక్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరియు భక్తుల కోసం సౌకర్యవంతమైన ఏర్పాట్లు ఏర్పాటు చేయబడ్డాయి.

నిర్మాణ పనులు పూర్తి అయిన అనంతరం, ఈ భవనం దేవస్థానానికి నవంబర్ 30వ తేదీన అధికారికంగా అందజేయబడినది. దీనితో భక్తులకు ప్రతిరోజూ వేలమంది స్థాయిలో వ్యవస్థీకృతంగా అన్నప్రసాద వితరణ చేయుటకు వీలు కలిగింది. ఈ నూతన అన్నప్రసాద కేంద్రం ప్రారంభం వలన భక్తులకు మరింత



పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందుతుంది. అధిక సంఖ్యలో భక్తులు సౌకర్యవంతంగా భోజనం చేయగలరు. సామాజిక సేవా కార్యక్రమాలకు, దాతృత్వ సేవ సంస్కృతికి మరో మైలురాయి చేరినట్టయింది. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృపతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా మరింత వేగంగా సాగుతాయని ఆలయ ఈ ఓ తెలిపారు.

# గురుకులంలో విద్యార్థులకు ఆర్డీవో కృష్ణారెడ్డి బృందం కౌన్సిలింగ్.

**రాజాపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**

గుట్కా తో వచ్చిన పంచాయతీ ఇగో దెబ్బ తినడంతో గొడవలకు దారి తీసింది. రాజపేట గురుకుల పాఠశాలలో జరిగిన గొడవను సద్దుమణిగించేందుకు బుధవారం అధికారులు, పోలీసులు విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ విద్యార్థి మధ్యన మొదలైన గొడవ ఆ తర్వాత పదవ తరగతి విద్యార్థి వద్దకు వెళ్లినదని అన్నారు. ఆ తర్వాత ఇగో తోటి మమ్మల్ని అడగడానికి వస్తారా అనే విషయంలో గొడవ పెరిగి వివాదానికి దారి తీసినదని అన్నారు. మళ్లీ రాత్రి వేళల్లో గొడవ పడి ఆ గొడవని వీడియో తీయడంతో సమస్య పెద్దదిగా కనిపించిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని సస్పెన్షన్



ఎత్తివేయాలని క్రమశిక్షణ కమిటీ నిర్ణయించారు. గొడవ పడిన విద్యార్థులు క్షమాపణలు చెప్పారని మరొకసారి ఎలాంటి వివాదాలకు వెళ్లకుండా పరీక్షలకు ప్రిపేర్ అవుతామని చెప్పినట్లు తెలిపారు. దెబ్బలు తిన్న విద్యార్థులు, గొడవ చేసిన విద్యార్థులు ఇద్దరూ సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరినట్లు చెప్పారు. సుమారు రెండు గంటలపాటు విద్యార్థులను ప్రతి ఒక్కరిని వివరాలు అడిగి తెలుసుకుని అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు. విద్యార్థులు మద్యానికి ధూమపానానికి గంజాయికి అలవాటు పడకుండా ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా క్రమశిక్షణ కమిటీ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమావేశంలో ఏసిపి శ్రీనివాస నాయుడు, ఇంటలిజెన్స్ సీఐ కృష్ణ ప్రసాద్, గురుకులాల రీజనల్ ఆఫీసర్ విద్యారాని, యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్, రాజపేట తహసిల్దార్ ఇంద్ర కర అనిత, ప్రిన్సిపాల్ సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ వేణు సిబ్బంది పాల్గొన్నారు. సుమారు నాలుగు గంటలకు పైగా సమయం వెచ్చించి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అనేక సూచనలు సలహాలు ఇచ్చి, నారావృతమైతే కేసులు తప్పవని హెచ్చరించిన ఆర్డీవో బృందానికి ప్రిన్సిపల్ సుధాకర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు కూడా విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు. పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.

# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి..

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 03,ప్రభాతవార్త:**

బుధవారం భారతీయ జనతా పార్టీ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సాయి శివ ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్ట లో బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ వారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.రాష్ట్ర పార్టీ నుంచి జిల్లాకు నూతనంగా జిల్లా ఇన్చార్జిగా నియమితులైన శ్రీ హర్షవర్ధన్ రెడ్డి తొలిసారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆయనకు శాలువాతో కప్పి సత్కరించడం జరిగింది.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఇంచార్జ్ శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి మొత్తం కేంద్ర



ప్రభుత్వం తోనే జరిగిందని ,రేపు రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి సైతం జరగాలన్న బీజేపీ తోనే సాధ్యం అని, బూత్ స్థాయి కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి లో ఉన్న ప్రతి నాయకుడు కృషి చెయ్యాలి అని అన్నారు. బిజెపి బలపరిచినటువంటి అభ్యర్థులను గెలిపించడం వల్ల గ్రామ అభివృద్ధిలో మీరు కూడా భాగ్యసామ్యం కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, ం గురుకులంలో విద్యార్థులకు ఆర్డీవో కృష్ణారెడ్డి బృందం కౌన్సిలింగ్.....:ధాన కార్యదర్శివేముల అశోక్, ఎన్నికల జిల్లా కన్వీనర్ పాశం భాస్కర్, పడాల శ్రీనివాస్,వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, దాసరి మల్లేశం, జగన్మోహన్ రెడ్డి, రచ్చ శ్రీనివాస్, గుండుపెల్లి సత్యం, కర్రె ప్రవీణ్, చంద్రమౌళి, బుచ్చిబాబు, జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు ప్రభారీలు పాల్గొన్నారు.

# హిందూ దేవుళ్లను కించపరిచిన సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలి

**హుజూర్‌నగర్ క్రైమ్,డిసెంబర్ 03,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఓ వర్గం మెప్పు పొందటానికి హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న సియం రేవంత్ రెడ్డి హిందువులకు క్షమాపణలు చెప్పాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్‌గౌడ్ డిమాండ్ చేశాడు.ఓ సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి హిందూ దేవుళ్లను కించపరుస్తూ మాట్లాడారని నిరసన వ్యక్తం చేస్తూ



ఆయన దిష్టిబొమ్మను దగ్దం చేయాలని యత్నించిన బిజెపి నాయకులను స్థానిక పోలీసులు స్టేషన్ కు తరలించారు.హరీష్‌గౌడ్ మాట్లాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ హిందూ దేవుళ్ళ పై వ్యాఖ్యలు తగదని వెంటనే స్పందించి సియం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు .నిరసన కార్యక్రమంలో చింతలపూడి ఉమామహేశ్వంరావు,జనిగల శ్రీనివాస్ గౌడ్, గుండా గోపి, పైడిమర్రి విజయ్, చుక్క హరీష్, కంటు నాగరాజు, మేకపోతుల వీరప్రసాద్, రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఉరి వేసుకుని వివాహిత బలవన్మరణం:

**చిట్యాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన మందుల లక్ష్మమ్మ (40) మహీ కడుపునొప్పి భరించలేక బలవన్మరణానికి పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన మందుల నరసింహ భార్య అయిన లక్ష్మమ్మ గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ వైద్యులచే చికిత్స తీసుకుంటుంది. నొప్పి తగ్గకపోవడంతో బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పైకప్పుకు చీరతో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

### అవాంఛనీయ ఘటనలు లేకుండా ఎన్నికలు జరిపించాలి



**హుజూర్‌నగర్ క్రైమ్ , డిసెంబర్ 03 , ప్రభాతవార్త :**

స్థానిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడాలని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింగగిరి నామినేషన్ క్లస్టర్ ను హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు తో కలిసి పరిశీలించారు.ఈ సంధర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా,ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు .నామినేషన్ సెంటర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్‌నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. పరిశీలనలో ఎస్ఐ బండి మోహన్‌బాబు,పంచాయితీ సెక్రటరీ సోనీల్, జీపీ సిబ్బంది ఉన్నారు .

### ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి



**హుజూర్‌నగర్ క్రైమ్,డిసెంబర్ 03,ప్రభాతవార్త:**

ప్రస్తుతం జరుగుతున్న గ్రామపంచాయితీ 2 వ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావ రణంలో నిర్వహించుకొవాలని హుజూర్‌నగర్ ఎస్ ఐ బండి మోహన్‌బాబు సూచించారు. బుధవారం మండలంలోని వేపలసింగారం గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల్లో భాద్యతలు నిర్వహించే ప్రతి అధికారి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుందని అన్నారు.ఎన్నికల ప్రక్రియలో ని నామినేషన్ నుంచి ఫలితాల వరకు ర్యాలీలకు అనుమతులు లేవని చెప్పారు. ఎవరు పైన అయినా ఎన్నికల కేసులు నమోదు అయితే కొన్ని ఏళ్ల పాటు కోర్టులు చుట్టూ తిరిగవలసి వస్తుందని వివరిం చారు. ఎన్నికలు జరిగినప్పుడల్లా బైండోవర్ చెయ్యవలసివస్తుందని ఇందువల్ల సమాజంలో చెడ్డపేరు సమయం, డబ్బు వృదా అవుతుం దని చెప్పారు.ఈ అవగాహన సదస్సులో విలేజ్ పోలీస్ ఆఫీసర్ నాగరమేష్, గ్రామస్తులు చెక్కర వీరారెడ్డి,ముడెం గోపిరెడ్డి,రెక్కల ఆదిరెడ్డి,కుందూరు ఆదిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ల పరిశీలన

**నడిగూడెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** మండలంలో 16 గ్రామ పంచాయతీల సర్పంచులకు 142 నామినేషన్లు 148 వార్డులకు 414 నామినేషన్లు దాఖలయ్యాయి. బృందావన పురంలో సర్పంచ్ స్థానానికి 7 నామినేషన్స్, వార్డు సభ్యులకు 31 నామినేషన్లు, చాకిరాల గ్రామ సర్పంచ్ కి 8 నామినేషన్లు వార్డు సభ్యులకు 19 నామినేషన్లు, చెన్నకేశవపురం గ్రామ సర్పంచ్ కి 9 నామినేషన్లు వార్డు సభ్యులకు 26 నామినేషన్లు ఈకే పేట గ్రామ సర్పంచికి 8 నామినేషన్లు వార్డు సభ్యులకు 14 నామినేషన్లు ఈకే పేట తండా సర్పంచ్ కి 7 నామినేషన్ లు వార్డు సభ్యులకు 16 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కాగిత రామచంద్రపురం సర్పంచ్ కు నాలుగు నామినేషన్లు వార్డు సభ్యులకు 25 నామినేషన్లు కరివిరాల సర్పంచ్ కి ఏడు నామినేషన్లు వార్డు సభ్యులకు 26 నామినేషన్లు, నడిగూడెం సర్పంచికి 21 నామినేషన్లు వార్డు సభ్యులకు 51 నామినేషన్లు నారాయణపురం సర్పంచ్ కి 8 నామినేషన్లు వార్డు సభ్యులకు 16 నామినేషన్లు రామాపురం సర్పంచికి 15 నామినేషన్లు వార్డు సభ్యులకు 34 నామినేషన్లు రత్నవరం సర్పంచుకు ఆరు నామినేషన్లు వార్డు సభ్యులకు 23 నామినేషన్లు సిరిపురం సర్పంచ్కు 8 నామినేషన్లు వార్డు సభ్యులకు 22 నామినేషన్లు శ్రీరంగాపురం సర్పంచ్ కు 8 నామినేషన్లు వార్డు సభ్యులకు 22 నామినేషన్లు తెల్లబెల్లి సర్పంచ్ స్థానానికి 10 నామినేషన్లు వార్డు సభ్యులకు 24 నామినేషన్లు వల్లపురం సర్పంచ్ స్థానానికి 9 నామినేషన్లు వార్డు సభ్యులకు వేణుగోపాలపురం సర్పంచ్ స్థానానికి 7 నామినేషన్లు వార్డు



సభ్యులకు 17 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఐదు క్లస్టర్ గ్రామాల్లో నామినేషన్లను స్వీకరించారు. బుధవారం అధికారులు పరిశీలన చేశారు. పరిశీలన కార్యక్రమాన్ని ఎంపీడీవో మల్సూర్ నాయక్, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్ కుమార్ తదితరులు పరిశీలించారు.




## కాంతాచారి ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలి



**మునగాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** శ్రీకాంతాచారి ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల. రామకృష్ణ కోరారు. మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్ లో కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీకాంతాచారి బలిదానంతోనే తెలంగాణలోని సకల జనులు సమ్మె కట్టి తెలంగాణ సాధించుకున్నారని అన్నారు. శ్రీకాంతాచారి ఆశయ సాధన కోసం నేటి తెలంగాణ రాష్ట్రం పాటుపడాలని శ్రీకాంతాచారి విగ్రహాన్ని ట్యాంక్ బండుపై నిర్మించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . తెలంగాణ యువతకు ఉద్యోగాలు విద్యార్థులకు న్యాయం జరగాలని ఆత్మ బలిదానం చేసుకున్నాడని అన్నారు , వారి కుటుంబానికి ప్రభుత్వం ఉన్నతమైన పదవి ఇవ్వాలని , వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించి స్పెషల్ హాలిడే గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత పాటుపడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పరశురాములు, శీను, వహీద్, శ్రీనివాస్, హనుమంతరావు, రామారావు, నాగరాజు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గేదె మృతి

**నడిగూడెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:** విద్యుత్ ఘాతానికి మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన చిమట నాగరాజు గేదె బుధవారం మృతి చెందింది. మేత నిమిత్తం గ్రామ వెలుపల పొలాల్లోకి వెళ్ళగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ 70 వేల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు నాగరాజు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ప్రమాదవశాత్తు గేదె మృతి చెందడంతో బాధితుడు కన్నీరు మున్నీరయ్యారు. నష్టపరిహారము మంజూరు చేయాలని కోరారు.

## నాగమణి మల్లేష్ గౌడ్ అభినందించిన చిరుమర్తి



**కట్టంగూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త,** కట్టంగూరు మండలంలోని మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్ ను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభినందించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు ఆయన స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తమ ఏకగ్రీవ ఎన్నికకు పూర్తి సహాయ సహకారాలు అందించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకి నూతన పాలకవర్గం సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో, చిరుమర్తి లింగయ్య మార్గనిర్దేశంలో గ్రామాభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, మాజీ సర్పంచ్ దాసరి సంజయ్, గాదగోని మురళి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త** :స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీల నాయకులు బుధవారం నల్గొండలోని బీజేపీ కార్యాలయంలో వర్షిత్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. బీజేపీలో చేరిన మదన్ మోహన్ రావు, దేశగాని శంకర్, రొడ్డ రవీందర్, మల్యాల యాదగిరి, సత్యనారాయణ, శ్రావణ్ కుమార్, నరేందర్, లింగయ్య, బొడ్డు శీను, ఎల్లె నరసింహ లతో పాటు పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న ముదిరాజ్, నాయకులు ఆకుల వెంకన్న, మాస శ్రీనివాస్, విద్యాసాగర్, పల్లి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి...





**నరకట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 0 3** స్థానిక సంస్థ ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించుకువాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ డి ఎస్పీ శివరాం రెడ్డి కోరారు. నార్కట్ పల్లి మేజర్ ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ లో యువకులపై కేసులు కాకుండా బాధ్యతగా పెద్దలు చూసుకువాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ పోలింగ్ బూత్ ల వద్ద 100 మీటర్ల దూరం ను పాటించాలని, నిర్నిత సమయంలో నే ప్రచారాలు నిర్వహించాలని, గుంపులుగా ఉండకూడదని సూచించారు. ప్రచారం లో ఎక్కడైనా గోడవ వాతావరణం ఉన్నట్లయితే 100 కాల్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ క్రాంతికుమార్, వీపి ఓ సురేష్ లు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ రైతు రత్న అవార్డు అందుకున్న అజయ్ కుమార్ రెడ్డి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 03:**



చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన పజ్జూరి అజయ్ కుమార్ రెడ్డి జిల్లా ఉత్తమ రైతురత్న అవార్డుకు ఎంపికయ్యారు. బుధవారం హైదరాబాద్లోని కన్హా శాంతివనంలో ఏషియన్ పీజీపీఆర్ సొసైటీ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్, తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన రాష్ట్రస్థాయి మహాకిసాన్ మేళా 2025లో భాగంగా ఈ అవార్డును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా ఆయన అందుకున్నారు. ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం, సమగ్ర వ్యవసాయ విధానాల అమలు, పంటల పరిరక్షణలో ముందంజలో ఉండడం వల్లే ఆయనను అవార్డుకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. అజయ్ కుమార్ రెడ్డి అవార్డు అందుకోవడం పట్ల గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.



## రాజేష్ మృతికి కారణమైన వారిపై



## చర్యలు తీసుకోవాలి

**మునగాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త :** దళిత యువకుడు కర్ల రాజేష్ మృతికి కారణమైన కోదాడ రూరల్ సీఐ , చిలుకూరు ఎస్సై ని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్రఉపాధ్యక్షులు బోడ సునీల్, రాష్ట్రనాయకులు యర్ర వీరాస్వామి డిమాండ్ చేశారు, బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ ను చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం ఏ ఫిర్యాదులేకుండా అకారణంగా అదుపులో తీసుకొని చట్ట విరుద్ధంగా 5 రోజులపాటు పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు గురిచేసి అతనిచావుకు కారణమయ్యారని అన్నారు. వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని విధుల నుండి సస్పెండ్ చేయాలని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలి డిమాండ్ చేశారు, మునగాల మండల ఎంఎస్పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎం.ఎస్.పి.మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య, సీనియర్ నాయకులు లంజపల్లి శ్రీను, లంజపల్లి వెంకటేశ్వర్లు, మోలుగూరి వెంకటేశ్వర్లు, జిల్లెపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం

**హాలియా (తిరుమలగిరి సాగర్) డిసెంబర్ 03,ప్రభాతవార్త :**

మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో లో ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం బుధవారం మండల కేంద్రంలోని భవిత కేంద్రం లో విద్య అధికారి కొనమంచిలి శ్రీనివాస్ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలి అన్నారు అదేవిదంగా వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా వారిని ప్రోత్సహించాలి అన్నారు. మండల వ్యాప్తంగా.వివిధ పాఠశాలలో వికలాంగ విద్యార్థులకు పిల్లలకు ప్లేట్లు, టిఫిన్ బాక్సులు, వాటర్ బాటిళ్లు. పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అదేవిదంగా మండల కేంద్రంలోని భవిత కేంద్రంలోని చిన్నారులకు బిస్కెట్లు,



క్రీడా సామగ్రిని అందజేసారు. ఈ కార్యక్రమం లో ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి రాములు లక్ష్మి రామ్ సాయి బాబా కుమారస్వామి వెంకటేశ్వర్లు పద్మ శైలజ భవిత కేంద్రం స్పెషల్ ఎడ్యుకేటర్ స్వర్ణరేఖ ఫిజియో తెరపి నిహారిక అటెండర్ జానీ పాషా తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్3**

మండల కేంద్రంలోని భవిత కేంద్రము నందు ప్రపంచ దివ్యంగుల దినోత్సవం విద్యార్థులతో ర్యాలీగా నిర్వహించి బుధవారం ఘనంగా నిర్వహించారు.దివ్యాంగులచే . విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. నృత్య ప్రదర్శనలు విద్యార్థులకు దేశ ప్రపంచ దివ్యాంగులు విజేతల జీవిత కథలను వీడియో ద్వారా ప్రదర్శించడం జరిగింది. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మండల విద్యాధికారి లా వూరి. వెంకన్న నాయక్ మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల తానుభూతితో ఉండాలని వారి అభివృద్ధి కోసం పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో





జి సైదులు, నూనె సుదర్శన్ వెంకటేశ్వర్లు, రవికుమార్, ర్యూనీ లచ్చయ్య, శైలేందర్, ప్రతాప్, కర్నాటి శ్రీనివాస్, రాజు, శ్రీనివాస్ పూర్ణిమ సరిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్స్ కు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దవూర డిసెంబర్ 3 ప్రభాత వార్త**

ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, మినీ గురుకులాలు, కేజీబీవీలు మరియు బెస్ట్ అవైలబుల్ స్కీం లో చదివేటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఫ్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ పథకం కింద, నూతన విద్యా పథకము 5 నుంచి 8 వరకు చదువుకునేటువంటి పిల్లలు, రాజీవ్ విద్యా దీవెన పథకం కింద 9 నుంచి 10వ తరగతి చదివేటువంటి విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి తరి రాము తెలిపారు. ఫ్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ అప్లై చేసుకోవడానికి కావలసిన ధృవపత్రములు కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రము (సంవత్సరాలదాయం రెండు లక్షలకు మించరాదు) ప్రస్తుత సంవత్సరం ది, పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్, బ్యాంక్ ఎకౌంటు లేదా పోస్ట్ ఆఫీస్ ఎకౌంటు,, విద్యార్థినీ ,విద్యార్థుల పాస్ ఫోటో కలిగి ఉండాలన్నారు. పాఠశాలలో చదువుతున్న బోనఫైడ్ ద్వారా స్కాలర్షిప్ రెన్యువల్ అవుతుందని తెలిపారు. ఫ్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ అప్లై చేసే విద్యార్థిని విద్యార్థుల యొక్క ఎకౌంటు వారి యొక్క ఆధార్ తో లింక్ అయి ఉండాలని తెలిపారు.



ప్రభుత్వం కల్పించినటువంటి ఇటువంటి అద్భుతమైన సదుపాయాన్ని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులందరూ సద్వినియోగపరచేటట్టు చూసి తక్షణమైన చర్యలకు ఉపక్రమించిఫ్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్స్ నూతన విద్యా పథకము మరియు రాజీవ్ విద్యా దీవెన పథకము కింద విద్యార్థులు అందరిని స్కాలర్షిప్ కి అప్లై చేసేటట్టు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చూడాలన్నారు.





## సాగర్ హిల్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో వికలాంగుల దినోత్సవం



**నాగార్జునసాగర్ , ప్రభాతవార్త డిసెంబర్ 3**

నాగార్జునసాగర్ హిల్ కాలనీ పి ఎం శ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు పాటల పోటీలు మరియు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మరియు వికలాంగుల పట్ల మనకు ఉండాల్సిన బాధ్యతలు అదేవిధంగా వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలు వారిపట్ల సమాజానికి ఉండవలసిన బాధ్యతలు, హక్కులు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలు గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు వెంకటరమణ మరియు ఉపాధ్యాయులు సతీష్ కుమార్, వెంకన్న ,ప్రసాదరావు ,రేణుక, సంధ్య, విజయ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది విద్యార్థులకు బహుమతులు మరియు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది

## ఈ నెలాఖరు కల్లా పత్తి తీయడం పూర్తి కావాలి

**త్రిపురారం, డిసెంబర్ 3. ప్రభాతవార్త:.**

పత్తి పంట కాలాన్ని పొడిగించకుండా ఈ నెలాఖరు వరకు పక్కింటి తీయడం పూర్తి చేయాలని కంపాసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాలు సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ పత్తి పంట కాలాన్ని పొడిగిస్తే రైతులకు నష్టమని రెండవ పంటను ఆరుతడి పద్ధతిలో సాగు చేయాలన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పట్టి పంటకు గులాబీ రంగు పురుగు సోకే ప్రమాదం ఉందని దీంతో గుడ్డి పత్తి ఉత్పత్తి పెరుగుతుందన్నారు. గులాబీ రంగు సో కడం వల్ల పురుగు సంతతి పెరిగి పత్తి పంటకు మరింత నష్టం చేస్తుందన్నారు. పత్తి చేను ( పత్తి కట్టెలు ) రోటవేటర్, షట్టర్ సహాయంతో భూమిలో కలియదున్నాలన్నారు. పత్తి కట్టను కాల్చు రాదని పురుగు సోకిన పత్తిని నిల్వ చేయొద్దని పత్తి ఏరిన చేయాలో పశువులను గొర్రెలను మే పాల న్నారు. నీటి లభ్యత ఉన్నచోట ప్రతి పంట అడుగులో రెండో పంటగా ఆరుదడి పంటలుగా పెసర, మినుము, వేరుశనగ, నువ్వులు లేదా కూరగాయల పంటలు సాగు చేసుకోవచ్చన్నారు.

## శిక్షణ ఇస్తే పారా ఒలంపిక్స్ విజయాలను సాధిస్తారు.

**త్రిపురారం,డిసెంబర్ 3. ప్రభాతవార్త:.**

సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభా సామర్థ్యాలను వెలికి తీసి అవసరమైన శిక్షణ ఇస్తే వారు పారా ఒలంపిక్స్ వరకు విజయాలు సాధిస్తారని ఎంఈఓ రమావత్ రవి నాయక్ అన్నారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు మంచి అవకాశాలు ఉన్నత హోదాలు లభించేందుకు వారందరినీ సమానంగా చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలు, సేవలు వినియోగించుకోవాలని వారిని సానుభూతితో కాకుండా వారి సామర్థ్యాల పెంపుకు కృషి చేయాలన్నారు. భవిత కేంద్రానికి అవసరమైన మౌలిక వసతులు కల్పనకు బోధనోపకరం సామాగ్రిని, మంచి భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులు అందజేసి ప్రత్యేక భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరమ్మ, జానీ పాషా, శ్రీనివాస్ తదితరులున్నారు.

## విద్యార్థుల్లో పఠన,లేఖన నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి.



**త్రిపురారం, డిసెంబర్ 3. ప్రభాతవార్త.**

విద్యార్థినులకు ప్రేమ, శ్రద్ధతో నాణ్యమైన విద్యతోపాటు వారిలో పఠ న నైపుణ్యాభివృద్ధి లను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన మినీ గురుకుల పాఠశాలలో బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల తరగతి గదులు మధ్యాహ్న భోజనం హాస్టల్ సౌకర్యాలను పరిశీలించి వారికి అందిస్తున్న సేవలు పై ఉపాధ్యాయులతో చర్చించారు. బాలికల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిల తో మాట్లాడుతూ వారిగా ఇష్టమైన ప్రశ్నలు సబ్జెక్టు వారిగా అడిగి జవాబులు రాబట్టారు. విద్యార్థులతో బోర్డుపై తమకిష్టమైన సబ్జెక్టు సబ్జెక్టుల పేరు రాయాలని విద్యార్థులకు చదువు, ఆటలు,ఆరోగ్యం, పరిశుభ్రత క్రమశిక్షణ అంశాలను తెలియజేశారు. పాఠశాల గోడలపై వ్రాసిన నీతి వాక్యాలను పరిశీలించి అదే స్ఫూర్తితో విద్యార్థినిలు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. 6 నుండి 10వ తరగతి ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు కి దరఖాస్తులు చేయించాలని ఎంఈఓ రవి నాయక్ ను ఆదేశించారు. అనంతరం వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు. పాఠశాలకు అవసరమైన చిన్నపాటి మరమత్తులు సదుపాయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాన్ని రెండు నెలల్లో పూర్తి చేయాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, పాఠశాల ప్రిన్సిపల్ భారతి తదితరులున్నారు.

## నామినేషన్ పత్రాలను పరిశీలించిన కలెక్టర్

**నిడమనూరు ప్రభాతవార్త డిసెంబర్3**



నామినేషన్ పత్రాలను రెండో విడత జరగనున్న పంచాయితీ ఎన్నికలలో వివిధ గ్రామాల అభ్యర్థుల నామినేషన్ పత్రాలను బుధవారం, నిడమనూరు ముకుందాపురం గ్రామాలలో నామినేషన్ పత్రాలను పరిశీలించి ఈ సందర్భంగా నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని ఆమె మాట్లాడారు. ఎన్ని నామినేషన్లు వచ్చాయని ఎన్ని రిజెక్ట్ చేశారని? అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ ఎకౌంటు బుక్స్ పై ఆరా తీశారు. ప్రతి అభ్యర్థి సమర్పించిన పత్రాలు పూర్తి సమాచారంతో ఉండేలా చూడాలని ఆమె అన్నారు. నామినేషన్ల పరిశీలనలో అధికారులు అత్యంత బాధ్యతతో నిజాయితీగా వ్యవహరించాలని ఆమె తెలిపారు. ఆమె వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, మండల తహసిల్దార్ జంగాల కృష్ణయ్య ఎంపీడీవో, వాలుగొండ్ల హిమబిందు, తదితరులు ఉన్నారు.

## తుర్కపల్లి మండలంలో సర్పంచ్ పోటీలో 88 మంది

**తుర్కపల్లి,డిసెంబర్ 3,ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండలం లో 33 గ్రామపంచాయతీలకు గాను 88 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు మండల ఎన్నికల అధికారి, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో 33 గ్రామపంచాయతీలో 5 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా 28 గ్రామపంచాయతీలకు 227 నామినేషన్లు వచ్చినట్లు అందులో 71 నామినేషన్లు డబల్ వచ్చినట్లు, అందులో ఒకటి రిజెక్ట్ చేయగా 28 గ్రామపంచాయతీలో 62 మంది ఉపసంహరించుకోగా 88 మంది బరిలో ఉన్నట్లు తెలిపారు.మండలంలోని 266 వార్డులకు గాను కావడంతో 674 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు.39 డబల్ నామినేషన్లు, అందులో 9 నామినేషన్లు రిజెక్ట్ కావడంతో 626 మంది ఊరిలో ఉండగా 92 సింగిల్ నామినేషన్లు రావడంతో 534 నామినేషన్లు ఉండగా అందులో 100 నామినేషన్లు ఉపసంహరించుకోగా 434 మంది బరిలో ఉన్నట్లు తెలిపారు మండలంలో ఏకగ్రీవమైన సర్పంచులు కోనాపురం, రామోజీ నాయక్,తండ, గుజ్జవానికుంట, వెల్పుపల్లి, చౌక్ల తండా గ్రామాలు కలవని తెలిపారు

## ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**చిట్యాల రూరల్, డిసెంబర్ 03, ప్రభాతవార్త :**

ఉరి వేసుకుని ఒకమహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన మందుల లక్ష్మమ్మ (40) బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త నర్సింహ వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చి చూడగ ఆమె అప్పటికే మృతి చెందింది. తన భార్య లక్ష్మమ్మ గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ ఉందని, కడుపునొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని మృతురాలి భర్త మందుల నర్సింహ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**మహిళ మృతిపై స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో 3వ వార్డు సభ్యురాలిగా మందుల లక్ష్మమ్మ (40) నామినేషన్ వేసింది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒ కుమార్తె ఉన్నారు. కాగా లక్ష్మమ్మ కూతురు అశ్వినిని అదే గ్రామంలో బండ సురేష్ కు ఇచ్చి సుమారు 10ఏళ్ళ క్రితం వివాహం చేసింది. వార్డు సభ్యురాలిగా లక్ష్మమ్మ పోటీచేసేందుకు నామినేషన్ ధాఖలు చేయగా ఆమెకు బీఆర్ఎస్ పార్టీ మద్దతును తెలిపింది. అదే వార్డుకు లక్ష్మమ్మ కూతురు అయిన బండ అశ్విని కూడా కాంగ్రెస్ తరుపున నామినేషన్ దాఖలు చేసింది. తనకూతురు పోటీ చేసిన స్థానంలోనే తాను పోటీ చేయడం ఇష్టంలేదని కుటుంబ సభ్యులతో చెప్పి అయిష్టంగానే నామినేషన్ వేసినట్లుగా తెలిపారు. కుటుంబ సభ్యులు మాత్రం తాను పోటీలో ఉండాలని బలవంతం చేసినట్లు సమాచారం. మృతురాలి అల్లుడు కూడా మొదటగా భార్యను పోటీలో ఉండాలని సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ చివరిరోజున తల్లిపై తాను పోటీ చేయననుకుని కూతురు అశ్విని నామినేషనన్ ను ఉపసంహరించుకుంది. కూతురుపై తానెలా పోటీ చేసేదని ఆలోచించిన తల్లి, తల్లిపై తానెలా పోటీ చేస్తానని ఇద్దరూ సందిగ్ధంలో పడ్డారు. లక్ష్మమ్మ మొదటి నుండి అయిష్టంగానే ఉండగా కుటుంబంలో మాత్రం నామినేషన్ ఉపసంహరించుకోవద్దని నిర్ణయించినట్లుగా తెలిసింది. ఎవరో ఒకరు నామినేషన్ ను ఉపసంహరించుకుంటారోనని అందరూ అనుకోగా అశ్విని చివరిరోజున తన నామినేషన్ ను ఉపసంహరించుకుని తల్లి లక్ష్మమ్మ ఇంటి వద్దకు వెళ్ళి తాను నామినేషన్ ను ఉపసంహరించు కున్నానని తెలిపింది. లక్ష్మమ్మ నామినేషన్ ను ఉపసంహరించుకుంటానంటే కుటుంబంలో మాత్రం వద్దని వారించినట్లుగా సమాచారం. ఎన్నికలు తన ప్రాణంమీదకు వచ్చాయనుకుని మనస్థాపానికి గురైన లక్ష్మమ్మ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గ్రామపంచాయతీ ఎన్నికలకు మహిళ బలైనట్లుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ నాయకులు బాధ్యత వహించాలని డిమాండ్



బీఆర్ఎస్ పార్టీ తరుపున ఏపూర్ గ్రామ 3వవార్డు సభ్యురాలిగా దాఖలు చేసిన నామినేషన్ ను ఉపసంహరించుకోవాలని మందుల లక్ష్మమ్మను కాంగ్రెస్ నాయకులు వేదింపులకు గురిచేయడం వల్లనే ఆమె మనస్తాపానికి గురై ఉరేసుకుని మృతి చెందిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ఆమె మృతికి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## అక్రమ మద్యం పట్టివేత



**మిర్యాలగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను బుధవారం వాడపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..... గణేష్ పాడ్ కి చెందిన అజ్మీరా వినోద్, గంధ మహేష్, మెగావత్ నాగ లు ఆటో లో అక్రమంగా మద్యం తరలిస్తున్నారు. మండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఆటోలో 38 లీటర్ల మేరకు మద్యాన్ని గుర్తించారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు 35 వేలు ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

## రాజాపేట లో శ్రీకాంతాచారి వర్ధంతి...

**... రాజాపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**

రాజాపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారాడు మారోజు కుమార స్వామి ఆధ్వర్యంలో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఆత్మ బలిదానం చేసుకున్న తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి 16 వ, వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూల మాలవేసి నివాలుర్పించారు. ఈ కార్యక్రమంలో పెంట సత్యనారాయణ, సందిల భాస్కర్ గౌడ్, వేముల గోపి, బొంగొని ఉప్పలయ్య గౌడ్, సట్టు తిరుమలేష్, ఎర్రగోకుల జశ్వంత్, గజ్జెల రాజు, బెడిద వీరేశం లు పాల్గొన్నారు.

## క్లస్టర్లను సందర్శించిన అదనపు కలెక్టర్

**రాజాపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికలు సందర్భంగా రాజపేట మండలంలోని ఆరు క్లస్టర్లను అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి బుధవారం సందర్శించి సర్పంచ్ వార్డు మెంబర్ల ఉపసంహరణ చేసిన అభ్యర్థుల వివరములన్నిటిని తెలుసుకున్నారు. క్లస్టర్ వైస్ పరిశీలించి తగు సూచనలు ఇచ్చి, మండల పరిషత్ కార్యాలయం లో ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నాగవేణి, మండల రెవెన్యూ అధికారి ఇంద్రాకర్ అనిత, మండల విద్యాధికారి చందా రమేష్, మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్, మండల పర్యవేక్షకులు ఇన్నారెడ్డి, కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత సెంటర్ లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**రాజాపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం భవిత సెంటర్లు దివ్యంగుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. మండల విద్యాధికారి చందా రమేష్ పిల్లలకి అండగా భరిత సెంటర్లు ఉన్నాయని దిగులు పడవద్దని, ఉన్నతికి అభివృద్ధికి, సామర్థ్యాలను వెలికి తీసేందుకు ట్రైనింగ్ టీచర్లు ఉన్నారన్నారు . భవిత సెంటర్ నిర్వాహకురాలు సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చందా రమేష్, రాజపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ తడ్క రాజు, హరిజనవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, రాజాపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, మండల ప్రత్యేక ఉపాధ్యాయులు, హై స్కూల్ డాక్టర్ శివరాజ్ , మండల ప్రైమరీ స్కూల్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ మోనిక, భవితా సెంటరు నిర్వకురాలు సంధ్యారాణి, మండల విద్యా వనరుల కేంద్రంలో పనిచేయుచున్న సిబ్బంది , దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దాడిని ఖండిస్తూ ఏబీవీపీ బైఠాయింపు

**రాజాపేట, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**

గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థులు పదవ విద్యార్థులపై చేసిన దాడి ఖండిస్తూ బుధవారం గురుకుల విద్యాలయం ముందు ఏబీవీపీ నిరసన వ్యక్తం చేశారు. నాయకులు వెళ్లి ప్రధానపాధ్యాయురాలు, ఎంఆర్ఓ లతో మాట్లాడి మళ్లి ఇలాంటి సంగటన జరగకుండా చుడాలన్నారు. స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ బండకింది అరవింద గౌడ్, ఏబీవీపీ కార్యకర్తలు వర్షిత్, చందు, నాని, అక్షయ్, ముజ్జు, ముస్తఫా, నితిన్, మురారి తదితరులున్నారు.

మునుగోడు వార్త

## రాంరెడ్డిపల్లిలో 9వ వార్డు సభ్యుడిగా నిరంజన్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

**మర్రిగూడ డిసెంబర్ 3 ప్రభాతవార్త**



రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ 9వ వార్డులో సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎరుకల నిరంజన్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ప్రజల నమ్మకం, పార్టీ నాయకుల సంఘీభావం నిరంజన్ గౌడ్‌ను పోటీ లేకుండానే విజేతగా నిలిపాయి. గ్రామ అభివృద్ధి, సేవా కార్యక్రమాలను మరింత వేగవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేత



**కొండమల్లేపల్లి 3 డిసెంబర్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతి చదువుతున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థినులకు రూ. 15,500ల చెక్కును ఐదుగురు విద్యార్థులకు నెల్లి ఫౌండేషన్ వారి సౌజన్యంతో కల్పవల్లి స్కాలర్షిప్ ను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నెల్లి ఫౌండేషన్ వారు గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తూ తమ సేవలను అందిస్తున్నారని అన్నారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేయడం అభినందనీయమని నెల్లి ఫౌండేషన్ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదా నాయక్, సుధాకర్, బాబు, శ్రీను నాయక్, గణేష్, నరేందర్, మధుసూదన్ పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యంగుల దినోత్సవం



**చండూరు 3 డిసెంబర్, ప్రభాతవార్త:**

చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల భవిత సెంటర్ లో బుధవారం బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ను నిర్వహించారు. దివ్యాంగులైన విద్యార్థులకు ఆటలతో ఉల్లాసపరిచారు. వారి యొక్క తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి ఆయా విద్యార్థుల పట్ల ఏ విధంగా మెలగాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. సుధాకర్ రెడ్డి , ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్ రెడ్డి , ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పిల్లి యాదగిరి , భవిత సెంటర్ ఐఆర్పి టీచర్ ప్రమీల , స్పెషల్ టీచర్ శ్వేత , పాల్గొన్నారు.

## సర్పంచ్, వార్డు అభ్యర్థుల గుర్తుల ఖరారు...

**.ఆలేరు, డిసెంబర్ 3,ప్రభాతవార్త :**

పంచాయతీ ఎన్నికల్లో మండలంలో 16 పంచాయతలా గాను భైరం నగర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నంద మహేందర్ ఉపసం హరణ చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంపరాజు వెంకటేశ్వరరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 15 గ్రామపంచాయతీలకు స్థానాలకు 49 మంది సర్పంచ్ పోటీలో ఉన్నారని, 140 వార్డు సభ్యుల గాను,12 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 128 వార్డు స్థానాలకు 304 అభ్యర్థులు పోటీలో ఉన్నారని, సర్పంచ్ లు, ఉంగారం, రింగ్, బ్యాట్, ఫుట్ బాల్, గుర్తులు వచ్చాయని , వార్డు సభ్యులు గౌను, గ్యాస్ పోయి,స్టూల్, కేటాయించారని ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ తెలిపారు.

# శ్రీకాంతాచారి వర్ధంతి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03



శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా బుధవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా నివాళులు అర్పించారు. మాచర్ల సుధీర్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎమ్మార్పీఎస్ కీలక పాత్ర పోషించిందని ,తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారు ఎక్కువ శాతం ఎస్సీ, ఎస్టీ, బీసిలు ఉన్నారు అని అన్నారు.ప్రత్యేక తెలంగాణ కోసం తన ప్రాణాలు కూడా లెక్క చేయకుండా 2009 నవంబర్ 29 న ఎల్.బి నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సజీవ దహనం అయ్యి హాస్పిటల్లో ఉండి బ్రతుకుతే మలి తెలంగాణ కోసం సచ్చిపోత అని ప్రకటించిన నికార్సైన తెలంగాణ వాదన్నారు. ఈ కార్యక్రమంలో గాదె శివ, వాడపల్లి నవీన్ ,మహేష్,స్టీవెన్,ప్రవీణ్ శ్రీనాథ్ విజయ్ పాల్గొన్నారు

# తనయుని కోసం ప్రచారం చేస్తున్న తల్లి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03



స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జేరిపోతుల భరత్ గెలుపు కోసం ఆయన తల్లి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఒక్కరినీ కలుస్తూ తన కొడుకుకు ఓటెయ్యాలని ప్రాధేయపడుతూ ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ ,తన తనయుణ్ణి గెలిపించి గ్రామ అభివృద్ధికి కృషి చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. బుధవారం రెండవ మూడవ నాల్గవ వార్డులలో ఇంటింటి ప్రచారంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అత్యధిక మెజారిటీతో భరత్ గెలుపుకు సహకరించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ ఏకీకరణ శిబిరంలో విద్యార్థి ప్రతిభ

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03



గుజరాత్లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ విశ్వవిద్యాలయంలో ఈ నెల 22వ తేదీ నుండి వారంరోజులపాటు నిర్వహించిన జాతీయ ఏకీకరణ శిబిరం ( నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ ఎన్ ఐ సి)లో తెలంగాణ రాష్ట్రం నుండి పది వేరే వేరే యూనివర్సిటీలకు చెందిన వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ జాతీయస్థాయి కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (నల్లగొండ) ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం, ఎం.ఏ తెలుగు ద్వితీయ సంవత్సరం విద్యార్థి కాట్రావత్ గణేష్ విశేష ప్రతిభను ప్రదర్శించడం విశేషం.తెలంగాణ రాష్ట్ర ప్రతినిధిగా ఎంపికైన గణేష్, శిబిరంలో నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తన కళ సమర్థత, నాయకత్వ నైపుణ్యాలను అందరికీ చాటుకున్నారు. ముఖ్యంగా రాష్ట్ర సాంప్రదాయమైన డప్పు దరువు, బతుకమ్మ, బోనాలు, ప్రత్యేకంగా పోతరాజు విన్యాసాలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, కోఆర్డినేటర్లు, అధికారులు అందరి ప్రశంసలను అందుకున్నాయి.శిబిరంలో సాంస్కృతిక ప్రతిభకు తోడు, సమూహ కార్యక్రమాలు, గ్రూప్ డిస్కషన్లు, నాయకత్వ శిక్షణ కార్యక్రమాల్లో కూడా గణేష్ చురుకుగా పాల్గొనడం ద్వారా జాతీయ ఏకీకరణ పట్ల తన అవగాహన, ఆసక్తిని ప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల వలంటీర్లతో కలిసి పనిచేసి,సంస్కృతిసంప్రదాయాలను పంచుకోవడం ద్వారా ఐక్యత, సౌభ్రాతృత్వం యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారు. గణేష్ ఎంపికకు కళాశాల ప్రిన్సిపల్ అరుణ ప్రియా , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్ కీలక పాత్ర పోషించారు. శిబిరం మొత్తం వ్యవధిలో గణేష్ ప్రదర్శించిన క్రమశిక్షణ, బాధ్యత, సేవాభావం పట్ల రీజినల్ డైరెక్టర్ ఎం. రామకృష్ణ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.శిబిరం ముగింపు సందర్భంగా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జాగృతి సురేరా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ నిరంజన్ పటేల్ లు పాల్గొని, గణేశ్తో సహా పాల్గొన్న వలంటీర్లకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమం తర్వాత మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, కళాశాల అధ్యాపక బృందం గణేష్ సాధనపై హర్షం వ్యక్తం చేశారు. జాతీయ ఏకీకరణ భావనను ప్రతిబింబించే ఈ శిబిరంలో గణేష్ ప్రతిభ దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన వలంటీర్లను ఆకట్టుకోవడం విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచింది. ఆయన ఈ విజయాన్ని భవిష్యత్తులో మరిన్ని జాతీయస్థాయి కార్యక్రమాల్లో కొనసాగిస్తారనే నమ్మకాన్ని ఉపాధ్యాయులు వ్యక్తం చేశారు.

# బాలల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

చిట్యాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త



మిషన్ వాత్సల్య పథకం అమలులో భాగంగా మున్సిపాలిటీలోని వార్డు స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి నెల మొదటి శుక్రవారం రోజున సమావేశం నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శిశు విక్రయాలు, బాల్య వివాహాలు, అక్రమ దత్తత, బాలలపై లైంగిక వేధింపులు జరగకుండా తీసుకోవాల్సిన బాధ్యతలు కమిటీ ఆయన తెలిపారు. బాలలపై లైంగిక వేధింపులు, హక్కుల ఉల్లంగనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీసు 100 సమాచారం అందించాలని తెలిపారు. తల్లిదండ్రులు కోల్పోయిన 18 సంవత్సరాల బాలలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన బాలలు స్పాన్సర్ షిప్ ద్వారా ప్రతినెల 4000 రూపాయలను పొందవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, చైల్డ్ ప్రొటెక్ట్ ఆఫీసర్ విద్య, రాము, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నర్సింగరావు, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు ు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వీల్ చైర్ అందచేత

చిట్యాల, డిసెంబర్ 3, ప్రభాతవార్త



అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ భారత్ ఆధ్వర్యంలో వ శివుని గుడి గ్రామంలో వికలాంగులకు వీల్ చేరును అందజేశారు. కామినేని ఆసుపత్రి హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ మారుతి శర్మ మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో గౌరవంగా జీవించే పూర్తి హక్కు ఉందని అన్నారు. దివ్యాంగులకు అవసరమైన సదుపాయాలు ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్ దేవ్, డాక్టర్ ప్రజ్ఞ, వంగూరు శేఖర్, ప్రాజెక్టు సభ్యుడు కన్నెబోయిన శ్రీధర్, సూర్యకుమార్, నత్తి శ్రీకాంత్, సంపత్ ఉన్నారు.

# బిజెపి గెలుపుని ఎవరు అడ్డుకోలేరు



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03

నార్కెట్పల్లిలో ఈసారి బీజేపి గెలుపును ఎవరూ అడ్డుకోలేరు అని అన్నారు బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి. బుధవారం నార్కెట్పల్లి భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థి జాల మంజుల సైదులును కలసిన బీజేపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మదుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నార్కెట్పల్లి సర్పంచ్ గా బీజేపి అభ్యర్థి జాల మంజుల సైదులు ను, పార్టీ బలపరిచిన వివిధ గ్రామాల సర్పంచి అభ్యర్థులు మరియు వార్డు సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.దేశ వ్యాప్తంగా ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని, ప్రజా శ్రేయస్సు కోసం కేంద్ర ప్రభుత్వం ఎల్లవేళలా ముందు ఉంటుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ రైతులకు 6000 రూపాయల పంట సహాయం వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా వాటిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుతున్న ఆ పథకాలను కేంద్ర ప్రభుత్వం పథకాలని తెలవకుండా మోసం చేస్తున్నారని, పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని వారికి భారతీయ జనతా పార్టీ అమలు చేస్తున్న పథకాల అమలు తీరిపోయే అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ మెంబర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు నోముల రాజు,ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి శ్రీకాంత్,1వ వార్డు అభ్యర్థి వడ్డెగోని రామలింగం,3వ వార్డు అభ్యర్థి పాలకూర రమేష్, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కర్ రావ్ తదితరులు పాల్గొన్నారు

# బి. ఆర్.ఎస్ . నీ వీడి కాంగ్రెస్ లో చేరిక

నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 3



మర్రూర్. మంగళపల్లి గ్రామాలకు. చెందిన బి. ఆర్.ఎస్ పార్టీ నాయకులు చిలుకూరు గోపి నకిరేకంటి ప్రణయ్ నకిరేకంటి నరేష్ మంగళపల్లి గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు. చింతల ముత్తయ్య యాదవ్ .చింతల నాగరాజు యాదవ్. కంది కంటి శ్రీనివాస్ లు బి. ఆర్.ఎస్ .పార్టీకి రాజీనామా చేసి బుధవారం రోజు ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం మర్రూర్ మాజీ సర్పంచ్ బలిశెట్టి స్వప్న మాజీ ఉపసర్పంచ్ చింతల శీను యాదవ్ చింతల వీరయ్య రాఘవులు నగరికంటి అంజయ్య కొప్పుల వెంకన్న రాచమల్ల సైదులు ఎస్కే మునీర్ పెరుమాళ్ళ రాజేష్ దుబ్బాక శీను బుల్లెద్దు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# అన్నప్రసాదం వితరణ

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03



తన తల్లి అడుగుజాడల్లో నడుస్తూ దైవ సేవలో నిత్యం ఆలయాల అభివృద్ధికి తోడుపడుతున్న కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి అద్దంకి కృష్ణమాచారి మంగళవారం పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప, ఆంజనేయ మాల ధరులకు ఆలయ చైర్మన్ విజ్ఞప్తి మేరకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి కృష్ణమా చారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ తన తల్లి సావిత్రమ్మ ఎంతో గొప్ప భక్తురాలు, ఆమె అడుగుజాడలలో నడుస్తూ తాను కూడా ఆలయాల అభివృద్ధికి శక్తి మేరకు సహకరిస్తున్నానని, తన తల్లి తనకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో అన్న ప్రసాద్ కమిటీ సభ్యులు బూరుగు సంతోష్,రాపర్తి మోహన్, పరైపాటి యాదగిరి, పరేపాటి లింగస్వామి, పుల్లెంల శ్రీను, వీసం బాలరాజు, గోదాల మహేందర్,పెరుమళ్ళ రవి, మాల ధరులు, భక్తులు, ఆలయ కమిటీ, అన్న ప్రసాద్ పాల్గొన్నారు.

# ఉచితంగా భగవద్గీత పారాయణం బోధన

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03



రేపటి తరం పిల్లలైనా భగవద్గీత యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని దానిని తమ జీవితంతో అన్వయించుకోవాలని సదుద్దేశంతో మండలంలోని జువిగూడెం గ్రామం నీకి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అర్చకులు ఆందోజి నరసింహాచార్యులు గత మూడు నెలలుగా ఉచిత భగవద్గీత పారాయణ కార్యక్రమన్ని నిర్వహిస్తున్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం భవనంలో గత మూడు నెలలుగా పిల్లలకు ప్రతిరోజు ఆదివారం ఉదయం పదిగంటల నుండి ఒక గంట సేపు ఉచిత పారాయణం బోధిస్తూ శ్రీమన్నారాయణ ని సేవకు ఉపక్రమిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమంది పిల్లలు వచ్చిన తాను ప్రతి ఒక్కరికి గీత బోధన చేయిస్తానని వారు దీనిని తమ జీవితాలకు అన్వయించుకొని సత్ పౌరులుగా మారాలనే తాను ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు భగవద్గీత పారాయణం అలవాటు చేయడానికి సంసిద్ధత చేకూర్చి శిక్షణకు పంపే విధంగా కృషి చేయాలని కోరారు. ఏ మతానికి చెందిన వారైనా తమ పవిత్ర గ్రంథాలను పటిస్తూ తమ పిల్లలతో పఠింపజేయిస్తూ భగవంతుని పట్ల శ్రద్ధ ఆసక్తిని కలిగేలా తల్లిదండ్రులు కృషి చేస్తున్నారు, కానీ హిందువులు మాత్రం భగవద్గీత పట్ల అటువంటి రుచిని తల్లిదండ్రులు గాని, విద్యార్థులు గాని కనబరచలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటినుండి అయినా తల్లిదండ్రులు తమ పిల్లలకు భగవద్గీత పట్ల భక్తి భావంతో కూడిన ఆసక్తిని కల్పించి శిక్షణకు పంపే విధంగా చూడాలని కోరారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

నల్గొండ. ప్రభాతవార్త .డిసెంబర్0 3




బుధవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన దివ్యంగ క్రీడల పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీలలో దివ్యాంగులు క్రీడా స్ఫూర్తితో ఆడారని కలెక్టర్ అన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక సామర్థ్యాలు పెంపొందించుకోవడం తో పాటు, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమాజంలోని అందరితోపాటు, దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని , ఇందుకుగాను విద్య, వైద్యం,



ఉపాధి, నైపుణ్య అభివృద్ధి వంటి రంగాలలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడానికి రెవిన్యూ డివిజన్లు,మండలాలలో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక ప్రజావాణిలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.దివ్యాంగుల సంక్షేమం కోసం బ్యాటరీ మోటార్ వెహికల్స్, పింఛన్లను ప్రభుత్వం ఇస్తున్నదని, దివ్యాంగుల ఇతర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామన్నారు. దివ్యాంగులు బాగా చదువుకోవాలని, అన్ని రంగాలలో అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ పి. రమేష్,జిల్లా సంక్షేమ సంక్షేమ అధికారి కృష్ణవేణి,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి .డిఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిఇఓ బిక్షపతి , జిల్లా క్రీడలు, యువజన సేవల అధికారి అక్బర్ అలీ,సి డి పి ఓ హరిత తదితరులు ఉన్నారు.

## లంచం నేరమని తెలిపేలా రూపొందించిన గోడ పత్రిక ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

· నల్గొండ .ప్రభాతవార్త. డిసెంబర్ 3

లంచం అడగడం, తీసుకోవడం నేరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ నెల 3 నుండి 9 వరకు నిర్వహించనున్న తెలంగాణ ఏసీబీ వారోత్సవాలలో భాగంగా బుధవారం ఆమె తన చాంబర్లో లంచం నేరమని తెలిపేలా రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. పరిపాలనలో పారదర్శకత అవసరమని, ఎవరైనా ప్రభుత్వ అధికారి, ఉద్యోగి లంచం అడిగితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయాలని ఆమె తెలిపారు. కాల్ చేసిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అవినీతిని అరికట్టడంలో ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అవినీతిని అరికట్టడంలో




భాగంగా సోషల్ మీడియా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చుని, వాట్సాప్ నంబర్ 9440 446106, ఫేస్బుక్ తిదితీ శ్రీ (పాత ట్విట్టర్) తిదితీ ద్వారా అలాగే పోస్టర్ లో ముద్రించిన శీలి కోడ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిబి డిఎస్పి జగదీష్ చందర్, ఇన్స్పెక్టర్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలు

బీబీనగర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలోని భవిత సెంటర్ లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా విద్యా శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న బోధన, శిక్షణ, సౌకర్యాలు, పెన్షన్లు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ విద్యార్థులకు యు డి ఐ డి కార్డులు ఉన్నాయా లేదా అంటూ ఆరా తీశారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల స్థితిగతులను ఐఈఆర్పి కాపర్తి సుజాత వివరించారు. దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులతోనూ మాట్లాడారు. ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. భవిత సెంటర్లో విద్యార్థులకు అందుతున్న సేవలపై న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి లత సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా బోధన, సౌకర్యాల కల్పనలో రాజీ లేకుండా పని చేస్తున్నారంటూ అభినందించారు. వారానికి రెండు రోజులు అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను ప్రశంసించారు. దివ్యాంగులు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఐఈఆర్పి కాపర్తి సుజాత, డాక్టర్ పావని, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు.

## అవినీతిని అరికట్టడంలో ప్రజలు బాగస్వాములు కావాలి

పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

· నల్లగొండ ప్రతినిధి ప్రభాతవార్త,

డిసెంబర్ 03 , పరిపాలనలో పారదర్శకత అవసరమని ఎవరైనా ప్రభుత్వ అధికారి లంచం అడగడం తీసుకోవడం నేరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 9 వరకు నిర్వహించనున్న వారోత్సవాలలో భాగంగా లంచం నేరమని తెలిపేలా రూపొందించిన గోడపత్రికను మంగళవారం కలెక్టర్ చాంబర్లో ఆవిష్కరించారు. కలెక్టర్ ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల పరిపాలనలో పారదర్శకత అవసరమని, ఎవరైనా ప్రభుత్వ అధికారి, ఉద్యోగి లంచం అడిగితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయాలని ఆమె తెలిపారు. కాల్ చేసిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అవినీతిని అరికట్టడంలో ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అవినీతిని అరికట్టడంలో భాగంగా సోషల్ మీడియా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చుని, వాట్సాప్ నంబర్ 9440 446106, ఫేస్బుక్ తిదితీ శ్రీ (పాత ట్విట్టర్) తిదితీ ద్వారా అలాగే పోస్టర్ లో ముద్రించిన క్యూ ఆర్ కోడ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఏసిబి డిఎస్పీ ఏం జగదీష్ చందర్ , సి ఐ బి . వెంకట రావు ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు .

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి

డిశంబర్ 03 ప్రభాత వార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని నాయకులకు, కార్యకర్తలకు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మహమ్మద్ సర్వర్, యాసీన్ బాబా,బిఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శి వందనపు ఆంజనేయులు తో పాటు 30 కుటుంబాలు బుధవారం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ లోకి చేరుతున్నారన్నారు.ప్రజలతో మమేకమై,అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్,బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి వర్గానికి మేలు జరుగుతున్నాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అలాగే, కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త అనే తేడా లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,మాజీ ఉపసర్పంచ్ సలీం, మాజీ కో ఆప్షన్ జహంగీర్, మాజీ ఎంపీటీసీలు ఎలిమినేటి నర్సింహా,సదానందం, గ్రామ శాఖ అధ్యక్షులు గోవింద రవి, ఎర్ర జగన్, గోవిందు గిరి, చెట్లపల్లి హరి ప్రసాద్, చాట్ల కిషన్, గూడెల్లి కోటేష్,దాచెపల్లి మధు, ఫయాజ్, గునుకుల రమేష్,ఇంతియాజ్, రియాజ్,జానీ, ఆసిఫ్, గునుకుల నరేష్, కడారి సైదులు, ఆశ్రఫ్, రాకేష్, కంచుకట్ల సాయి,తదితరులు పాల్గొన్నారు..



## అంగవైకల్యం శరీరానికే.. మనసుకు కాదు

పి.ఏ.పల్లి) డిశంబర్ 3ప్రభాత వార్త :



దివ్యాంగులందరిలో అంగవైకల్యం కేవలం శరీరానికే కానీ.. మనసుకు కాదని చింతపల్లి మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా చింతపల్లి ఎక్స్ రోడ్డు ఎంపీపీ ఎస్ ( భవిత సెంటర్) నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...వైకల్యం అనేది శరీరానికే కానీ మనస్సుకు కాదన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ఆదర్శంగా చేసుకుని ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ కల్గి ఉంటే పింఛన్కు అర్హత కల్గి ఉంటారని, దివ్యాంగులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. దివ్యాంగులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. వైకల్యం శరీరానికి మాత్రమే కానీ మనసుకు కాదన్నారు. ఆత్మస్థైర్యంతో ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించాలన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని ఆయా దివ్యాంగుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయు రాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు వరదాచార్యులు, నరసింహారావు, బుచ్చిరాములు,ప్రకాష్, కిరణ్, సారిక, అనిత,తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానికంగా బీజేపీ నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ మాట్లాడుతూ, హిందూ సమాజ భావాలను దెబ్బతీసే రీతిలో సీఎం చేసిన వ్యాఖ్యలు బాధాకరమ ని, ఒక వర్గం మెప్పు కోసం ఈ విధంగా మాట్లాడడం సరికాదన్నా రు. ముఖ్యమంత్రి వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఇదే అంశంపై పార్టీ తరఫున నిరసన కార్యక్రమాలు కొనసాగనున్నాయన్నా రు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత పోతశెట్టి రవీందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, కోళ్ల బిక్షపతి, డి. లక్ష్మీ ‌‌ ‌ ‌ ‌మ్మనారాయణ, మంగు



నరసింహారావు, నల్ల మాస వెంకటేష్, తంగళ్లపల్లి గిరిధరాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, బెజ్జంకి రామకృష్ణ రెడ్డి, కొల్లోజూ సతీష్, యాట వెంకటేష్, తిరుమలేష్, కొలిచెలిమ మల్లీకార్జున, ఎర్రబెల్లి నాగరాజు, నరాల రమేష్, హీరేకర్ కిషంజి, సతీష్ రెడ్డి, కోళ్ల పరమేష్, లక్ష్మణ్, కనుకుంట్ల రమేష్, ఎదగని సంతోష్, గీస కొండల్, వస నర్సింగ్, తుమ్మల నాగేష్, రాజు చారి, రత్నపురం ప్రవీణ్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులపై ప్రతి ఒక్కరూ సేవా బావం కలిగి ఉండాలి

**భువనగిరి రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త**

:ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం భువనగిరి మండలం రాగిరి లోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మాధవి లత మాట్లాడుతూ సహృదయ వయోవృద్ధుల ఆశ్రమంలో మానసిక వైకల్యం ఉన్నవారు కూడా ఉన్నారని వారికి జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా వైద్య శాఖ, రెవెన్యూ శాఖ వారి సహకారంతో న్యాయ సహాయం, వైద్య సేవలు అందచేయబడుతున్నాయని వృద్ధులకు సరైన వసతులు, ఆశ్రమ నిర్వాహకులుఈ సందర్భంగా కల్పించాలని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ,ఇన్నర్ వీల్ వారు అందిస్తున్న సేవలను



ప్రశంసించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శిబిరంలో డా.జయశ్రీ వృద్ధులకు, మానసిక వైకల్యం ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేసారు. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ , డైరెక్టర్ జంపాల అంజయ్య , పట్టణ డైరెక్టర్ చంద్రశేఖర్, సభ్యులు, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ లావణ్య, డా . జయశ్రీ మరియు సభ్యులు, న్యాయ సహాయ న్యాయవాది సరిత, వయో వృద్ధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరుడు శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు

**భువనగిరి రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త:**

తెలంగాణ విద్యార్థి అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బుధవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆత్మార్పణ చేసుకున్న మలిదశ తెలంగాణ విద్యార్థి ఉద్యమ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి అని స్వరాష్ట్ర సాధనకై ప్రాణ త్యాగానికైనా సిద్ధమని తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తిలో ఎప్పటికీ అమరుడి గానే ఉంటారని నీ త్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్



మాయ దశరథ, డి లక్ష్మీ ‌ ‌ ‌మ్మనారాయణ, పట్నం కపిల్, కోళ్ల బిక్షపతి, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, పంచద్దుల బలరాం, ముంగు నరసింహారావు, ఎండి మహమ్మద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, మండల అధ్యక్షుడు చీర్కా సురేష్ రెడ్డి, భువనగిరి సదానందం, కొల్లోజు సతీష్, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, యాట వెంకటేష్, కొలిచేలిమ మల్లికార్జున్, తంగళ్ళపల్లి గిరిధర చారి, కానుకుంట్ల రమేష్, రాజు చారి, గీస కొండల్, వస నర్సింగ్, ఎదగాని సంతోష్, పృధ్వి పాల్గొన్నారు.

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సస్పెండ్ చేస్తాం

**భువనగిరి రూరల్ డిసెంబర్ 3 ప్రభాతవార్త:**

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని నందనం గ్రామంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితి గురించి స్థానిక నాయకులు వివరించడంతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నందనం గ్రామానికి చెందిన మొలుగు లక్ష్మయ్య నీ పార్టీ నుండి వెంటనే సస్పెండ్ చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేట్ కృష రెడ్డి, గ్రామ శాఖకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మోలుగు లక్ష్మయ్య కి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎలిమినేట్ కృష్ణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండాపురం చంద్రమోళి పాల్గొన్నారు.



## మూడో విడతలో తొలి రోజు

**అడ్డగూడూరు, డిసెంబర్ ప్రభాతవార్త:**



మూడో విడత నామినేషన్ల పర్వం బుధవారం మొదలైంది. మండల పరిధిలోని 17 గ్రామాలకు సంబంధించి 6 క్లస్టర్లలో నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. తొలి రోజు 11 గ్రామ పంచాయతీ స్థానాల్లో 20 సర్పంచ్ అభ్యర్థులు, 40వార్డు స్థానాలకు నామినేషన్లు వేశారు. మొదటి రోజు చౌల్లరామారంలో అత్యధికంగా వార్డు సభ్యులు నామినేషన్ వేసేందుకు రాగా అధికారులు టోకెన్లు ఇచ్చి నామినేషన్లు స్వీకరించారు.




## సర్పంచులు16లో నాలుగు ఏకగ్రీవం 12 పంచాయతీ ఎన్నికలు

**తిరుమలగిరి డిసెంబర్ 3 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా 16 గ్రామ పంచాయతీలకు నాలుగు గ్రామపంచాయతీలు సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం అయినవి. 1. కొక్య నాయక్ తండ 2. రాజ నాయక్ తండ 3. సిద్ధి సముద్రం 4. మొండి చింత తండ, మరియు 37 వార్డులు ఏకగ్రీవం అయినవి. 12 గ్రామపంచాయతీలు సర్పంచ్ మరియు 95 వార్డులు కు ఎన్నికలు జరుగుతున్నవి. పోటీలో నిలిచిన అభ్యర్థులు 28 మంది సర్పంచ్ అభ్యర్థులు మరియు 192 మంది వార్డులకు పోటీలో ఉన్నారు.

## చరిత్రలో చిరస్థాయిలో నిలిచిన శ్రీకాంతాచారి



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి మాట్లాడుతూతెలంగాణ ఉద్యమ మలిదశలో ప్రాణత్యాగం చేసిన విద్యార్థి అమరవీరుడు శ్రీకాంతాచారి ఎప్పటికీ తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నా రు. స్వరాష్ట్ర సాధనకై తన జీవితాన్ని అర్పించిన నీ త్యాగం వృథా కాలేదని, తెలంగాణ ప్రజలు నిన్ను ఎప్పటికీ మర్చిపోరన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, డి. లక్ష్మీ ‌ ‌ ‌మ్మనారాయణ, పట్నం కపిల్, కోళ్ల బిక్షపతి, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, పంచద్దుల బలరాం, ముందు నరసింహారావు, ఎండి మహమ్మద్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, చేర్క సురేష్ రెడ్డి, భువనగిరి సదానందం, కొల్లోజు సతీష్, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, యాట వెంకటేష్, కొలిచేలిమ మల్లికార్జున్, తంగళ్ళపల్లి గిరిధర చారి, కానుకుంట్ల రమేష్, రాజు చారి, గీస కొండల్, వస నర్సింగ్, ఎదగాని సంతోష్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా అమలు చేయాలి

**అడ్డగూడూరు, డిసెంబర్ 03 ప్రభాత వార్త**

:ఎన్నికల నియమావళిని సమర్థంగా అమలు చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండల పరిధిలోనీ చౌళ్ళరామారం, కోటమర్తి క్లస్టర్ కేంద్రాల్లో మూడో విడత మొదటి రోజు నామపత్రాల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య ఆర్వోలు, ఏఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను గౌరవించాలి

**అడ్డగూడూరు, డిసెంబర్ 03 ప్రభాతవార్త:**

సమాజంలో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తూ వారిని గౌరవించాలని జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటాద్రి, ఫిజియోథెరపీ డాక్టర్ రాధిక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరిత, ఎల్ డీఏ క్రాంతికుమార్, సీఆర్పీ మారయ్య దివ్యాంగ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు




## మండలంలో 360 సర్పంచ్, 1096 వార్డుల నామినేషన్ దాఖలు

**మిర్యాలగూడ డిసెంబర్ 3 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా మిర్యాలగూడ మండలంలో రెండో విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది మండలంలోని 46 గ్రామపంచాయతీల సర్పంచుల, వార్డుల నామినేషన్లను స్వీకరించేందుకు 13 క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆయా కేంద్రాలలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియామకం చేయడంతో పాటు ప్రతి కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ను పంచాయతీ కార్యదర్శులు ద్వారా ఏర్పాటు చేశారు. నామినేషన్ స్వీకరించే చివరి రోజు 46 గ్రామపంచాయతీలలో సర్పంచ్ వార్డులకు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. 46 గ్రామపంచాయతీలో 360 సర్పంచ్ నామినేషన్లు, వార్డులకు 1096 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు పేర్కొన్నారు. మిర్యాలగూడ మండలంలో నామినేషన్ స్వీకరించే 13 క్లస్టర్ కేంద్రాలను ఎన్నికల సహాయ అధికారి, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంపీఓ మాతంగి రమేష్ లు సందర్శించి, నామినేషన్ స్వీకరణ, హెల్ప్ డెస్క్ పనితీరును పరిశీలించారు.

## భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ డిసెంబర్ 3 ప్రభాతవార్త**



భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడీవో శేషగిరిశర్మ అన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక భవిత కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మండల విద్యాధికారి బాలునాయక్ కలిసి మాట్లాడుతూ భవిత కేంద్రంలో వివిధ రకాలైనటువంటి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు విద్యాబోధన ఫిజియోథెరపీ, నిర్వహించబడుతున్నాయన్నారు. ప్రతి రోజు పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ ఎస్కార్ట్ అలవెన్సులు కూడా అందజేయడం జరుగుతుందని, మైనర్ కరెక్టివ్ సర్జరీస్ అవసరమైనటువంటి విద్యార్థులకు ఉపకరణాలు చెవులు సరిగా వినిపించని వారికి వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ ట్రై సైకిల్స్ చంక కర్రలు వంటి అందజేయడం జరుగుతుందన్నారు. మేనరికం వివాహాల వలన వైకల్యాలు కలిగే అవకాశం ఉందని, వీలైనంతవరకు మేనరికం వివాహాలను నివారించడానికి అందరు ప్రయత్నించాలన్నారు. వైకల్యం కలిగిన పిల్లల తల్లిదండ్రులు నిరుత్సాహం చెందవద్దని వారికి తగినటువంటి చేయూత అందిస్తే సమాజంలో అందరితో పాటు ప్రభుత్వం పలు రకాల రాయితీలు, ప్రోత్సాహకాలను కల్పిస్తుందని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఆటలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మాతంగి రమేష్, స్పెషల్ బిఎడ్ కాలేజ్ ప్రిన్సిపల్ కోటయ్య, స్పెషల్ ఎడ్యుకేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**మిర్యాలగూడ డిసెంబర్ 3 ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బఖల్ వాడ సాంఘిక శాస్త్ర ఫోరం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నల్లమేకల వెంకయ్యముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం 100 జాతీయ నాయకుల ఫోటోలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక శాస్త్రం పాఠ్య పుస్తకంలో భారత దేశ స్వాతంత్ర్య చరిత్ర ,అందులో వీరోచితంగా పోరాడిన జాతీయ నాయకులు, వారికి సంబంధించిన సమాచారం పూర్తిస్థాయిలో ఫోటోలలో నమోదు చేయడం జరిగిందన్నారు. బాలబాలికలకు పోటీ పరీక్షలకు, సబ్జెక్ట విషయంలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆనాడు సమాజంలో ఉన్న దురాచారాలను నిర్మూలించడంలో క్రియాశీలక పాత్ర పోషించిన సంఘసంస్కర్తలు వారు చేసిన సేవా కార్యక్రమాలు తెలుసుకునేందుకు ఇలాంటి ఫోటో సమాచారం చాలా ముఖ్యమైనదన్నారు. !!! సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు రహీం, సైదానాయక్, సునీత, రమణ మారం పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కర్నాటి శ్రీనివాస్, తలకోల శ్రీనివాస్ రెడ్డి పంగ సైదులు, శ్రీనివాస్ రెడ్డి , మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, మక్ల వెంకటేశ్వర్లు చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 22, వార్డు మెంబర్ స్థానాలకు 66 నామినేషన్లు దాఖలు

**చౌటుప్పల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో మూడోదశ గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్స్ స్థానాలకు బుధవారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేయడం కోసం 7 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 26 గ్రామపంచాయతీలు ఉండగా మొదటి రోజు 22 మంది సర్పంచుల స్థానాలకు తమతమ నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా వార్డు మెంబర్స్ స్థానాలకు 66 మంది అభ్యర్థులు తమ తమ నామినేషన్లను దాఖలు చేసినట్లుగా ఎంపీడీవో సందీప్ కుమార్ తెలిపారు. కాగా సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సిపిఎం తదితర పార్టీల మద్దతుతో పలువురు అభ్యర్థులు పోటీ చేస్తుండగా, ప్రజల మద్దతు ఉన్న మరికొంతమంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. నాయకులతో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచారం కూడా ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు గాని చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్, సీఐ రాములు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## దివ్యాంగులు రిజర్వేషన్ ఫలాలు అందుకోవాలి

**.. హాలియా ప్రభాతవార్త డిసెంబర్ 3**



దివ్యాంగులు ప్రభుత్వం కల్పించే రిజర్వేషన్ల ఫలాలను అందుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం హాలియాలోని భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రపంచంలో అనేక రంగాల్లో దివ్యాంగులు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని వారి స్ఫూర్తితో దివ్యాంగులు విద్యను అభ్యసించి విజ్ఞానవంతులుగా తయారు కావాలని కోరారు. సమీప గ్రామాల ప్రజలు తమ దివ్యాంగ పిల్లలను భవిత సెంటర్ లో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి తగిన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సునీత ఉపాధ్యాయులు రవీందర్, నాగరాజు, నరసింహారెడ్డి, వాణి, మధు, వెంకన్న, గోవింద్, భీమ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వాలు చొరవ చూపాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

వికలాంగుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని విహెచ్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అహ్మద్ ఖాన్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైవ సత్యం మాదిగ, ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య లు కోరారు. బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో కేక్ కోసి మొక్కలు నాటి మాట్లాడారు. వికలాంగులకు విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రత్యేక నిధి కేటాయించి వారికీ అవసరం అయిన ఉపకరణాలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన ప్రకారం వికలాంగులకు 6 వేలు, వృద్ధులకు 4 వేలు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ పోలేపల్లి సురేందర్, పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు రాజ్ కుమార్, జోజి సైదులు, గోవిందయ్య, మల్లయ్య యాదవ్, రాకేష్ యాదవ్, బాలకృష్ణ, నర్సింహా, దైద సంజయ్, ఆంజనేయులు, పోతుగంటి కాశి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీఏ కార్యాలయం లో మొక్కలు నాటారు.

## శ్రీకాంతాచారి ఆశయాలు సాధించాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం కోరుతూ అమరుడైన శ్రీకాంత చారి ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేయాలని బీ ఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు ఎండి షోయబ్ అన్నారు. బుధవారం శ్రీకాంత చారి వర్ధంతి పురస్కరించుకొని బీ ఆర్ ఎస్ కార్యాలయం లో నివాళులు అర్పించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ఉధృతికి శ్రీకాంత చారి త్యాగం కీలకపాత్ర పోషించించిదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పించాలన్న ఆయన ఆశయ సాధనకు పాలకులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మండల టిఆర్ఎస్వి అధ్యక్షులు చిన్నాల అంజి యాదవ్, ఉపాధ్యక్షులు దొండ సురేష్ యాదవ్ ఫయాజ్,వెంకట సాయి, భరత్, హరీష్ సాయి కుమార్ రెడ్డి వినోద్, పవన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాదాస్పద పోస్టులపై కఠిన చర్యలు ఎస్ ఐ క్రిష్ణయ్య

**మాడుగులపల్లి, డిసెంబర్ 03ప్రభాత వార్త**




స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో ని వివిధ పార్టీల నాయకులకు, అభ్యర్థులకు, యువతకు, ఆయా పార్టీల, అభ్యర థులకు, వారి మద్దతు దారులు గాని, సోషల్ మీడియాలో వివాదాస్పద, పోస్టులు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రూప్ అడ్మిన్ లను బాద్యులను చేయాల్సి ఉంటుందని, ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు. ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేందుకు, ఇరు పార్టీల అభ్యర్థులు, యువత సహకరించాలని సూచించారు.

## గ్రామాభివృద్ధికి ప్రత్యేక విజన్ తో పని చేస్తా జక్కల రమణమ్మ ఎల్లయ్య యాదవ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 3. ప్రభాతవార్త:.**

జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకునేందుకు గ్రామస్తులందరి సహకారంతో వారి భాగస్వామ్యంతోనే రాజకీయాలకతీతంగా ప్రత్యేక విజన్ తో పనిచేస్తానని కాల్వపల్లి సర్పంచ్ స్వతంత్ర జక్కల రమణమ్మ ఎల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం ఆమె స్థానిక ప్రజలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని వనరులను వినియోగించుకొని గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు చేపడతామన్నారు. గ్రామ సర్పంచిగా తనకు ఒక అవకాశమిస్తే గ్రామాభివృద్ధికి గ్రామసభల ద్వారానే ప్రణాళికను రూపొందించుకొని వచ్చిన నిధులను ప్రాధాన్యత క్రమంలో నిస్వార్థంగా వినియోగి స్తానన్నారు. బంధుప్రీతి ఆశ్రిత పక్షపాతం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందిస్తానన్నారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



# హుజూర్ నగర్ డివిజన్ లో 4 సబ్ స్టేషన్ల నిర్మాణం

**వేసవిలో లో వోల్టేజి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పనులు ట్రాన్స్ కో డి.ఇ వెంకట కృష్ణయ్య**

నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవా ర్త

హుజూర్ నగర్ డివిజన్ లో విద్యుత్ సమస్యలు పరిష్కరించడం కోసం 11.10 కోట్ల రూపాయలతో నాలుగు సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టినట్లు ట్రాన్స్ కో డిఇ ఎన్ వెంకట కృష్ణయ్య తెలిపారు, ఆయన బుధవారం నేరేడుచర్ల లోని ట్రాన్స్ కో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పాలకీడు మండలంఎల్లాపురం గ్రామంలో 3.2 కోట్ల రూపాయలతో, చిలుకూరు మండలం కొండాపురంలో 2.8 కోట్లతో కోదాడ మండలం కూచిపూడి లో 2.6 కోట్లతో 33/11 కె.వి సబ్ స్టేషన్ లో నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని ఈ నెలాఖరు వరకు నిర్మాణం పూర్తయి జనవరిలో ప్రారంభించనున్నట్లు, మఠంపల్లి మండలం చెన్నాయపాలెంలో 2.5 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపనకు సిద్ధంగా ఉందని వెల్లడించారు, అంతేకాకుండా రానున్న వేసవి కాలంలో డివిజన్ లో లో వోల్టేజీ సమస్య ఉత్పన్నం కాకుండా సబ్ స్టేషన్ లసామర్థం పెంపు, నవీకరణ, నూతన విద్యుతులైన్ ల నిర్మాణ పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు, హుజూర్ నగర్ మండలం బక్క మంత్రుల గూడెంలో, కోదాడ మండలం బాలాజీ నగర్ లో, మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో కల 33/11 కెవి సబ్ స్టేషన్ ల లో ఇంకా మరొక 33/11 సబ్ స్టేషన్ ల సామర్థ్యాన్ని పెంపొందిస్తున్నట్లు వివరించారు, 14 కోట్ల రూపాయలతో 11 సబ్ స్టేషన్ ల ను నవీకరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు, దిర్శించర్ల సబ్ స్టేషన్ నుండి కల్మలచెరువు, కీతవారిగూడెం నుండి ముత్యాల నగర్ కు 1.20 కోట్ల రూపాయలతో33/11 నూతన లైన్ ను డిసెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేయనున్నట్లు తెలిపారు,



హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గా ల లో నూతనంగా 4930 మంది రైతులకు వ్యవసాయ కనెక్షన్ల కోసం 570 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అవసరమవుతాయని వీటికి 90 కిలోమీటర్ల విద్యుత్ వైరు 295 కిలోమీటర్ల కేబుల్ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్నట్లు తెలిపారు, ప్రతి గ్రామంలో వేసవిలో ఓవర్ లోడ్ సమస్య పరిష్కరించడం కోసం 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు, ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏ డి ఈ నాగిరెడ్డి, నేరేడుచర్ల పాలకీడు ఏఈలు కుక్కడపు సుజన, పందిరి శ్రీనివాస్, ట్రాన్స్ కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాంతాచారి స్ఫూర్తితో సామాజిక తెలంగాణను సాధిద్దాం

నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాత వార్త

తెలంగాణ సాధన ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి స్ఫూర్తితో సామాజిక తెలంగాణ ను సాధిద్దామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు జింకల భాస్కర్ లు అన్నారు, బుధవారం నేరేడుచర్ల ప్రధాన కూడలి లో శ్రీకాంతాచారి 16 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అనంతరంమాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన 1400 మంది తెలంగాణ అమరవీరుల లక్ష్యాన్ని చేరుకునేందుకు బీసీ రాజ్యాధికారం సాధించుకునేందుకు కంకణం కట్టుకోవాలని ఎలాంటి త్యాగానికైనా వెనకాడ రాదని పిలుపునిచ్చారు, తెలంగాణ దశాబ్దాల



కాలంగా పరాయి పాలనలో వలసవాదుల పాలనలో చిక్కి దోపిడీకి గురైందని స్వరాష్ట్ర ఏర్పడితే నీళ్ల,నిధులు, నియామకాలు వస్తాయని నిరుద్యోగ సమస్య పరిష్కారం ఉందని ప్రతి ఇంటికి ఉద్యోగం వస్తుందని ఆశతోని తన ప్రాణత్యాగం చేశాడని కానీ బంగారు తెలంగాణ కాస్త గత పాలకుల వల్ల బాదల తెలంగాణ గానే మిగిలిందని ఇప్పటికైనా సామాజిక తెలంగాణ ఏర్పడాలంటే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలవారు ఐక్యమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నా రెడ్డి శ్రీనివాసరెడ్డి మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు యామిని వీరయ్య బీసీ ఎస్ సి, ఎస్ టి జేఏసీ జిల్లా అధ్యక్షుడు రాపోలు నవీన్ కుమార్ బీసీ జేఏసీ మండల కన్వీనర్ బొడ్డుపల్లి సుందరయ్య,కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శికొమ్రరాజువెంకట్,ఏమ్ ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఇంజమూరి రాములు కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురోజు వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి మండలఅధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ లుపాల్గొన్నారు

# వైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదు



హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 3, ప్రభాత వార్త:

వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని హుజూర్ నగర్ ఎం ఈ ఓ భూక్య సైదా నాయక్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలో ని భవిత కేంద్రంలో సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చిన్నారు వైకల్యాన్ని అడ్డుగా భావించకుండా అన్ని రంగాల్లో రాణించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో కృషి చేయాలి అన్నారు. భవిత దివ్యాంగుల కేంద్రంలో వికలాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో దివ్యాంగ విద్యార్థు లకు ఉచిత ఉపకరణాలు, ఆప రేషన్లు, ఫిజియోథెరపీ ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగం గా మనీజ్ జన్మదిన సందర్భంగా తండ్రి షేక్ సైదులు, నవ రాజ్ ఆటోమొబైల్స్ రాజారత్నం లు 30 మంది చిన్నారులకు దుప్ప ట్లను అందజేశారు. ఉపాధ్యా యుడు నందిపాటి సైదులు కు మారుడు తేజ ప్రభాస్ జన్మదిన సందర్భం గా 30 మంది చిన్నారు లకు స్వీట్స్ బ్రెడ్స్ పంపిణీ చేశా రు. వివిధ సందర్భాల్లో నిర్వ హించిన ఆటల పోటీల విజేత లకు బహుమతులను అందజే శారు. అలాగే వికలాంగుల దినోత్సవం చిన్నారులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జి హెచ్ఎం మహబూబ్ జానీ, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం సుహాసిని, ఫిజియోథె రపిస్ట్ డాక్టర్ మీరా, వనజ, శ్రీనివాస్, ఉపేందర్, భవిత దివ్యాంగుల కేంద్రం నిర్వాహకులు పెండెం శ్రీనివాస్, గోవింద్, సైదులు, బ్రహ్మం, నాగమణి చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి



నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఎన్నికల నియమాలని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్ పి నర్సింహా ఆదేశించారు, ఆయన బుధవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని కోదాడ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు లతో కలిసి పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ100 మీటర్ల పరిధి ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలని అనుమతులేని వ్యక్తులు నామినేషన్ కేంద్రంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల అధికారి సూచించిన నియమ నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను 5 లక్షల వరకు ముందస్తు బైండోవర్ చేస్తున్నామని అన్నారు. మూడు విడతల్లో 1500 మంది సిబ్బందిని నియమించమని. మొదటి విడతలో 47 సమస్యాత్మక గ్రామాలను, రెండవ విడతలో 65 సమస్యాత్మక గ్రామాలను, మూడవ విడతలు 58 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని ప్రతి గ్రామంలో ప్రతిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురగి సైదులు, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ పోలీస్ సిబ్బందిఉన్నారు.




# నేరేడుచర్ల ట్రాన్స్ కో ఏ ఈ గా సుజన



నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త

నేరేడుచర్ల ట్రాన్స్ కో ఏ ఈ గా కుక్కడపుసుజన బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు, గతంలో ఇక్కడ ఇన్ చార్జి ఏఈ గా రవి వర్మ పనిచేశారు, డివిజన్ కార్యాలయంలో పనిచేస్తున్న సుజన పదోన్నతి పై నేరేడుచర్ల ఏఈగా బదిలీ కాగా నేడు పదవి బాధ్యతలు చేపట్టారు, పదవి బాధ్యతలు చేపట్టిన సుజనను డి ఈ వెంకట కృష్ణయ్య, ఏ డి ఈ నాగిరెడ్డి, పాలకీడు ఏఈ పందిరి శ్రీనివాసులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు,ఈ కార్యక్రమంలో డివిజన్, సబ్ డివిజన్, స్థానిక ట్రాన్స్ కో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

గరిడేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :



ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని అధికారు లను, సిబ్బందిని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ ఆదేశించారు. మండలంలోని పొనుగోడు, గరిడేపల్లి లోని పోలింగ్ స్టేషన్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల నిర్వహ ణలో అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ఆయన సూచించారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. గరిడేపల్లి పోలింగ్ స్టేషన్లో సిబ్బందిని పెంచాలని ఆయన అధికారులను సూచించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు సహకరించాలని కోరారు. సందర్భంగా పోలింగ్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. గరిడేపల్లి లో నామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, గరిడేపల్లి ఎంపీడీవో సరోజ, తహసిల్దార్ స్రవంతి, ఎంపిఓ ఇబ్రహీం, ఏపీవో సురేష్, గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, జిపిఓ బిక్షం పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారి ఆత్మ బలిదానం గొప్పది

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 3, ప్రభాత వార్త :



ప్రత్యేక తెలంగాణ కోసం అమరుడైన కాసోజు శ్రీకాంతచారి ఆత్మబలి దానం గొప్పదని పలువురు విశ్వబ్రాహ్మణ సంఘం, బీసీ సంఘం నాయకులు అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమం లో అమరుడైన శ్రీకాంతచారి 16 వ వర్ధంతి సందర్భంగా చిత్రప టానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. శ్రీకాంతాచారి ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చేపూరి నరసింహచారి బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పద్మశాలి సంఘం అధ్య క్షులు బొడ్డు గోవింద రావు తెలంగాణ ఉద్యమకారులు చిలక రాజు అజయ్ కుమార్ దొడ్డ నరసింహారావు నగేష్ రాథోడ్ ములకలపల్లి రాంబాబు కొండేటి శ్రీనివాస్ రాగి రాజశేఖర్ కొత్తూరి బ్రహ్మచారి, నాగాచారి శెట్టి శ్రీనివాస్ బండి నాగేశ్వర రా వు, విశాఖ, కస్తాల రామయ్య కొట్టు శేఖర్ కంబాల సీతమ్మ ఇందిరమ్మ రవికుమార్ గుంటి యాదగిరి పాల్గొన్నా రు

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి

**మోటకొండూర్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:**

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చి తంగా అమలు చేయాలి ఎన్నికల లో ఏ చిన్న నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడవ విడత నామినేషన్ల స్వీకరణలో బాగంగా మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి, గ్రామంలో,మోటాకొండుర్ మండల కేంద్రం పరిధిలో గల క్లస్టర్ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్, వదలపు కలెక్టర్ భాస్కరరావు, పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం గ్రామ సర్పంచ్ , వార్డ్ మెంబర్ లకు ఎన్ని నామినేషన్లు



వచ్చాయని అడిగి తెలుసుకు న్నారు.నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా,నిష్పక్షపాతంగా ఉండేలా చూడాలన్నారు. అభ్యర్థు లు నామినేషన్ వేసే సమయంలో అభ్యర్థి నియమ నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు తీసుకొ చ్చారా అని ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని అన్నారు. అభ్యర్థు లకు నామినేషన్ దాఖలు చేసేం దుకు ఏమైనా సందేహాలు, ఇబ్బం దులు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా అధికారులు సహాయం చేయాల న్నారు. ఏ ఫారం తప్పు లేకుండా పూర్తి చేయాలన్నారు. ఐదు గంటల తర్వాత ఎలాంటి



నామినే షన్లను మతించవద్దని,నామినేషన్ల సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. నామి నేషన్ల స్వీకరణలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా స్వీకరించి ఎన్నికల విధులు ప్రతి అధికారి బాధ్య తతో విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరా ,సబ్ రిజిస్ట్రార్ తహసిల్దార్ నాగ దివ్య, రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరు పాల్గొన్నారు.




## హాబీబ్ నగర్ సర్పంచ్ బరిలో అమరావతి

**మోటకొండూర్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:**



మండలంలోని అమ్మనబోలు అంగన్వాడి మూడవ కేంద్రం లో టీచర్ నాయిని అమరావతికి (వసంత) అంగన్వాడి ఉద్యోగానికి రాజీనామా చేసి ఇటీవల ఏర్పడిన నూతన గ్రామపంచాయతీ ఆబిద్ నగర్ సర్పంచ్ గా పోటీ చేస్తున్నా రు . అమరావతి 2007 సంవత్సరంలో అంగన్వాడి టీచర్ గా ఉద్యోగం పొంది 18 సంవత్స రాలుగా సర్వీసు కొనసాగిన తర్వాత ఇటీవల అంగన్వాడి టీచర్ ఉద్యోగానికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ బరిలో నిలిచారు .ఆమె అంగ న్వాడి టీచర్ గా గర్భిణీలకు బాలింతలకు ఎన్నో సేవలు అందించి 2012 సంవత్సరంలో ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా ఎంపిక అయ్యారు అనంతరం 2024 లో అదనపు విధులలో భాగంగా బూతు లెవెల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ అప్పటి కలేక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా ఉత్తమ బిఎల్ఓ గా అవార్డు పొందారు. ఈ సందర్భంగా అమరావతి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే తపనతో అంగన్వాడి ఉద్యోగానికి రాజీనామా చేసి సర్పంచ్ గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామ ప్రజలకు తమ వంతు గ్రామాల అభివృద్ధికి కృషిచేసి ఉత్తమ అంగన్వాడీ అవార్డులు అందుకున్న రీతిలోనే సర్పంచ్ గా కూడ అవార్డులు అందుకునేందుకు అభివృద్ధిలో పాలుపంచుకుంటానని తెలిపారు బుధవారం అమ్మనబోలు క్లస్టర్లో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా నాయిని అమరావతి నామినేషన్ దాఖలు చేశారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు వార్డు మెంబర్లు 6 వార్డులకు గాను నామినేషన్ దాఖలు చేశారు.

## సర్పంచ్ లు, వార్డు సభ్యులు నామినేషన్లు దాఖలు

**మోటకొండూర్, డిసెంబర్03, ప్రభాత వార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మోటకొండూరు మండలంలో 16 మంది సర్పంచ్ అభ్యర్థులు బుధవారం మొదటిరోజు 16 నామి నేషన్లదాఖలు .మండలంలోని ఆరు క్లస్టర్లలోని నామినేషన్ల దాఖలు ఆబిద్ నగర్ ,తేర్యాల, మాటూరు, దిలావర్ పూర్, మోటకొండూర్, చందపల్లి, కాటేపల్లి లలో ఒక్కొక్కరు నామినేషన్ వేయగా చాడలో ముగ్గురు, కొండాపూర్ ,కదిరేణి గూడెం లో ఇద్దరు చొప్పున నామినేషన్లు వేసినట్లు,30 మంది వార్డు సభ్యులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో ఇందిర తెలిపారు.

## బీఆర్ఎస్ నుంచి మాజీ సర్పంచ్ సస్పెండ్

**తుర్కపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవా ర్త**

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల నీరజ అమరేందర్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ పార్టీలో గెలుపొంది సర్పంచిగా ఉన్న వ్యక్తులు ఇప్పుడు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ కాకుండా కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఈ క్రమంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ గతంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఓటమికి కారణమై నేడు అదే ధోరణి లో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రచారం చేస్తున్నారని, గ్రామ శాఖ కార్యవర్గంలో చర్చించి ఆయనను ఆరు సంవత్సరాలు పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు మధుసూదన్ రెడ్డి తెలిపారు.పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన అధిష్టానం తప్పక చర్యలు తీసుకుంటుందని అన్నారు

## దివ్యాంగులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

**మోటకొండూర్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:**

దివ్యాంగులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఎస్సై అశోక్ అన్నారు ఈ సందర్భంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల వనరుల కార్యాలయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథి స్థానిక ఎస్సై అశోక్ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వారి ఆకాంక్ష వెలిబుచ్చారు. వారిని అన్ని విధాలుగా సహాయం చేస్తామని తెలిపారు. మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు ఏ పాఠశాల లో కూడా అడ్మిషన్ నిరాకరించకూడదని తెలిపారు, దివ్యాంగుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతి ప్రధానం , స్వీట్ల పంపిణీ జరిగింది.. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ, ఉపాధ్యాయులు యాస రాజశేఖర్ రెడ్డి, కటుకూరి రమేష్, ఫిజికల్ డైరెక్టర్ మాదాసు గోపాల్, సి ఆర్ పి సత్తిరెడ్డి, ఐ ఈ ఆర్ పి ఎలిమినేటి మంజుల, ఫిజియో థెరపిస్ట్ సుదగాని శ్రీకాంత్, ఎల్ డి ఏ సృజన, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి లక్ష్మి పుష్కరిణిలో బాలుడి మృతదేహం.

**యాదగిరిగుట్ట, డిసెంబర్ 03,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంకు సంబంధించిన కొండ క్రింద గల శ్రీ లక్ష్మి పుష్కరిణిలో బుధవారం ఉదయం ఒక బాలుడి దేహం కనిపించగా వెంటనే దేవస్థానం సానిటేషన్ సిబ్బందిచే అట్టి బాలుడి దేహాన్ని బయటకు తీయించి చూడగా, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు గమనించబడినది. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించబడినది మరియు బాలుడి ఫోటో అధారంగా విచారించగా గ్రామములో వ్యర్థ పదార్థాలు ఏరుకునే వారి కుమారుడుగా గుర్తించడం జరిగింది. నీటి చల్లదనమునకు ఫిట్స్ వచ్చి నీళ్లలో మునిగిపోయి మరణించి ఉండవచ్చని నిర్ధారణకు రావడం జరిగింది. బాలుడి మృత దేహాన్ని స్థానిక పోలీసు సిబ్బంది పంచనామా చేసిన తదుపరి బాలుడి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా హాస్పిటల్ భువనగిరికి అంబులెన్సులో పంపించనైనది తదుపరి పుష్కరిణి యందలి నీటిని పూర్తిగా తొలగించి ఆలయ అర్చక స్వాములచే సంప్రోక్షణచేసి మరలా పుష్కరిణిలోకి శుభ్రమైన నీళ్లు నింపి భక్తుల సౌకర్యమును వినియోగమునకు అందుబాటులో ఉంచడమైనది. బాలుడి పేరు: సంతోష్ సుమారు 8 నుండి 9 సంవత్సరాల వయసు, ఉంటుందని పోలీస్ లు తెలిపారు.

## హిందువులకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



**ఆలేరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవీ,దేవతలను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలపై ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని బీజేపీ జిల్లా సెక్రటరీ కామెడీకారి కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణంలోని రైల్వే గేటు వద్ద బీజేపీ నాయకులు రాస్తారోకో చేపట్టి తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హిందువుల ధార్మిక భావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆరోపించారు. ప్రజల మనోభావాలను ప్రతిఫలిస్తూ సీఎం రేవంత్ రెడ్డి వెంటనే వివరణ ఇచ్చి క్షమాపణ చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మెంబర్ వడ్డెమాన్ నరేందర్, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్, పట్టణ జనరల్ సెక్రటరీలు సుంకరి సృజన్ కుమార్, ఎలగల వెంకటేష్, ఉపాధ్యక్షుడు సుక్కరాజు, సీనియర్ నాయకులు కళ్లెం రాజు, అయిలి సందీప్, కటకం వెంకటేష్, బడుగు జాంగిర్, గుర్రం నరసింహులు, కుడికాల మురళి, సామల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**ఆలేరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఆటలు పోటీలను ఏర్పాటు చేసి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్బంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ. దివ్యాంగులను ఎట్టి పరిస్థితుల్లోనూ చిన్నచూపు చూడకూడదని, వారిలో ఉన్న నైపుణ్యాలు, ప్రతిభను వెలికితీసి ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని అన్నారు. అంతకుముందు దివ్యాంగులు గుజ్జ అశోక్ శాలువాలతో ఘనంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమం లో పోరెడ్డి రంగయ్య, భారతమ్మ, వి శ్రీనివాస్, ఐఇఆర్పి , రమేష్ రాధిక ఎల్ డి ఏ , ఆకుల దేవి, గుజ్జ అశోక్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**మోటకొండూర్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:**

అమ్మనబోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి నర్సమ్మ మల్లయ్యను మంగళవారం గొంగిడి మహేందర్ రెడ్డి యాదగిరిగుట్టలోని తన నివాసంలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు ఎడమ శ్రీశై లం,బొజ్జ యాదయ్య,క్యాసగళ్ల నర్సయ్య,క్యాసగళ్ల శ్రీనివాస్, కిష్టయ్య,పల్లాటి అరుణ్ మామిడి ఎల్లయ్య,ఎల్లమ్మ తదితరులను పార్టీలోకి చేరారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ అమ్మనబోలు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మామిడి నర్సమ్మ మల్లయ్యను ప్రకటించారు ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బీస భిక్షపతి,బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బీస కృష్ణంరాజు, మండల సెక్రటరీ జనరల్ ఎర్ర మల్లేష్,పోలేపాక స్వామి, యూత్ అధ్యక్షుడు రేగొండ రాంబాబు, బిఅర్ఎస్ నాయకులు కోళ్ల నర్సింహులు, గంగారపు అగయ్య, కోళ్ల కృష్ణ,ఎండ్రీ భాను,బండి సాయికుమార్, క్యాసగల్ల ఆంజనేయులు, శిగ శ్రీనాథ్, పోలేపాక శ్రీకాంత్, క్యాసగళ్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

..నూతనకల్.. డిసెంబర్ 03 ప్రభాతవార్త.

.తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధుడు ఉమ్మడి నల్లగొండ ఉద్యమ నిర్మాణ దిక్సూసి కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి 21వ వర్ధంతిని ఈ నెల 5న సిపిఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు,గ్రామ శాఖ కార్యదర్శిలు,మండల కార్యదర్శి గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకోవాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలో కామ్రేడ్ తోట్ల మల్సూర్ స్మారక భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కామ్రేడ్ వి ఎన్ భౌతికంగా దూరమై 21 సంవత్సరాలు గడుస్తున్నా వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో, మండల పరిధిలోని చిల్పకుంట్ల,వెంకేపల్లి,యడవల్లి, తాళ్ల సింగారం,సోమ్లా తండా గ్రామాలలో నాటి సాయుధ పోరాటం నుండి నేటి వరకు బలంగా ఉందని



గుర్తు చేశారు. వారి వారసులుగా పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని గుర్తు చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐఎం,వామపక్షాలు,లౌకిక శక్తుల బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు యాకలక్ష్మి ్మ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు అంజపెల్లి లక్ష్మయ్య,నాయకులు బాణాల విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ వాతావరణానికి ముందే పంచాయతీల్లో రాజకీయ ఉత్కంఠ

జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 03 (ప్రభాత వార్త)




గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు ఉపసంహరించుకునే గడువు ముగిసింది. జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డ్ సభ్యులుగా బరిలో ఎవరు ఉన్నారో స్పష్టత వచ్చింది. ఉపసంహరణల అనంతరం అభ్యర్థులకుగుర్తులు కూడా కేటాయించడం పూర్తయింది.ఈ ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు, రెబెల్ అభ్యర్థుల తీరే ఇప్పుడు ప్రధాన చర్చా విషయమైంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు తీవ్రరూపం దాల్చి, అధిపత్యం కోసం అంతర్గత పోటీ మరింత ఉధృతమైంది.మరోవైపు, కొన్ని గ్రామాల్లో స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలవడం, రాజకీయ సమీకరణాలను కొత్త దిశలోకి మళ్లించింది. గ్రామ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో, కొంతమంది ప్రజలు నిరసనగా పోటీ రంగంలోకి దిగడం ప్రత్యేకంగా చర్చనీయాంశమైంది.ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు ఎవరిది పైచేయి?ఎవరిది ప్రభావం?ఎవరు గెలుస్తారు?అనే ప్రశ్నల చుట్టూ మద్యం దుకాణాలు, టీ దుకాణాలు, వీధి మూల చర్చలు వేడెక్కుతున్నాయి. గ్రామాల్లో సమీకరణాలు, వ్యూహాలు, రాత్రి సమావేశాలు జోరుగా సాగుతుండడంతో పంచాయతీ రాజకీయాలు హోరాహోరీగా మారాయి

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



తుంగతుర్తి. డిసెంబర్ 3.ప్రభాతవార్త.

ఎన్నికల సందర్భంగా పలు గ్రామాల్లో రాజకీయ వేడెక్కుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. బుధవారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో బిజెపి పార్టీ నుండి పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో జిల్లా నాయకులు దొనకొండ రమేష్ సమక్షంలో చేరారు. ఈ మేరకు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించి మాట్లాడుతూ...ప్రజల ఆశయాలను నెరవేర్చగల సామర్థం ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు.రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి, పారదర్శక పాలన కోసం ప్రజలు మళ్లీ కాంగ్రెస్ వైపు చూస్తున్నారు అని పేర్కొన్నారు.

## సానుభూతి కాదు.. సహాయం కావాలి

జిరెడ్డిగూడెం డిసెంబర్ 03 (ప్రభాత వార్త)



ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అర్వపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు కోమారి వెంకన్న ముదిరాజ్ దివ్యాంగులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా దివ్యాంగుల పెన్షన్‌ను రూ.4016 నుండి రూ.6016కి వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో దివ్యాంగులకు ప్రత్యేక కోటా అమలు చేయాలని కోరారు.దివ్యాంగుల కుటుంబాలు ఆర్థికంగా ముందుకు సాగాలంటే, వివాహిత దివ్యాంగులకు ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు అందించాలి, ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు, అవసరమైన సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి అని స్పష్టం చేశారు.అర్హులైన దివ్యాంగులకు ఉపయోగపడే విధంగా, సదరం క్యాంపులు నిర్వహించి సరైన డిసబిలిటీ శాతం నిర్ధారించి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వెంకన్న బలంగా పేర్కొంటూ ‼మాకు కావలసింది సానుభూతి కాదు.. సహాయం కావాలి"అని నినదించారు.ఈ కార్యక్రమంలో అలకుంట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు


## కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారిక సర్పంచ్ అభ్యర్థుల వెల్లడి

తుంగతుర్తి . డిసెంబర్ 3. ప్రభాతవార్త.



జరిగే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికార్నికగా24 గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశాల మేరకు బుధవారం ఈ పేర్లను ప్రకటించారు. అన్నారం. కుంచాలప్రవీణ్ రెడ్డి, గొట్టిపర్తి: చిలకల వెంకన్న, బాపనబాయి తండా: బికోజి, రావులపల్లి ఎక్స్ రోడ్ తండా: గుగులోతు రాము, రావులపల్లి: నన్నెబోయిన లింగయ్య, మానపురం: రామకోటి, ఏనెకుంట: తండా బానోతు రమేష్, తూర్పు గూడెం:దాసరి ఎల్లమ్మ(ఏకగ్రీవం); గానుగబండ: పులి సత్తమ్మ, కొత్తగూడెం: జటంగి లింగమూర్తి, కరివిరాల: మోర సంధ్య, గుడి తండా: గుగులోతు శ్రీను,సంగెం: కలకొట్ల మల్లేష్, కేశవపురం: తూము శ్రీశైలం, సింగారం తండా: గుగులోతు సుధాకర్, బండ రామారం: రేగటి వెంకటేష్, సూర్య తండా:లకావత్ బాజు, మంచ తండ:రాందాస్, రామన్నగూడెం: తండా రవీందర్, వెంపటి: తప్పట్ల శంకర్, దేవుని గుట్ట తండా గుగులోతుభాస్కర్, వెలుగుపల్లి: సోలిపురం అశ్విని, కాశి తండా: జాటోతు పూలమ్మ,తుంగతుర్తి:బొంకూరి సుదర్శన్; గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు, పారదర్శక పాలన లక్ష్యంగా పార్టీ అభ్యర్థులను ఎంపిక చేసినట్లు పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ తెలిపారు.గ్రామాల భివృద్ధే రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రజలు కోరుకుంటేనే అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందేలా ఎమ్మెల్యే మందులసామెల్ కృషి చేయనున్నట్లు తెలిపారు. సర్పంచ్ అభ్యర్థులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో ముందుండాలని స్పష్టం చేశారు.గ్రామాల్లో ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందనతో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, అనిల్ ,సంకినేని రమేష్, దాసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

తిరుమలగిరి డిసెంబర్ 3 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల విద్య వనరుల కేంద్రములోని, భవిత సెంటర్ నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తాసిల్దార్ హరిప్రసాద్ హాజరయ్యారు ఈ సందర్భంగా మండల తాసిల్దార్ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. భవిత సెంటర్ కు పిల్లలను క్రమం తప్పకుండా రోజు పంపాలని ఆయన సూచించారు. దివ్యాంగులు పిల్లలు ఈ పిజియోతెరపిని ప్రతిరోజు చేసి ఫిజియోతెరపిని వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్ ఐ ఈ ఆర్ పి ఏ వాణి ప్రథమ ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి సత్యనారాయణ బిక్షపతి రవీందర్ సీఆర్పీలు నరేష్ సోమేశ్ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బీసీ నాయకులకు ఘనంగా సన్మానం

తిరుమలగిరి డిసెంబర్ 3 ప్రభాతవార్త.



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు ఆధ్వర్యంలోతిరుమలగిరి పట్టణం నుండి నూతనంగా సూర్యాపేట జిల్లా బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ గా ఎన్నికైన యేల్సోజు దీనదయాల్ మరియు సూర్యపేట జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మేడబోయిన యాదగిరి లకు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ పార్టీ మీ మీద నమ్మకంతో బాధ్యత ఇచ్చినందుకు నిబద్ధత,అంకితభావంతో పనిచేసి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, బీసీలు ఏ రాజకీయ పార్టీలో ఉన్న బీసీల హక్కుల కోసం, రిజర్వేషన్ల కోసం, రాజకీయ అధికారం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కందుకూరి వీరబ్రహ్మాచారి,బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు గూడూరు వెంకన్న, వంగరి సోమకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు ముద్దంగుల యాదగిరి, శ్రీనివాస్, ముద్దంగుల రాజు, రాబని రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు గూడెం గ్రామ సర్పంచ్ ఏకగ్రీవంగా ఎన్నిక



తుంగతుర్తి. డిసెంబర్ 3. ప్రభాతవా మండలం పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విశేష పరిణామం చోటు చేసుకుంది. గ్రామ ప్రజలు రాజకీయ వి భేదాలను పక్కన బెట్టి, గ్రామాభివృద్ధి, శాంతి, ఐక్యతను లక్ష్యంగా పెట్టుకొని సర్పంచ్ దాసరి ఎల్లమ్మను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. సర్పంచ్ అభ్యర్థులుగా వివిధ పార్టీల నుంచి బరిలో నిలిచిన ఇద్దరు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో దాసరి ఎల్లమ్మ ఎన్నిక ఏకగ్రీవమైది. గ్రామ పెద్దలు,ఇరు పార్టీ లానాయకులు సమావేశంలో పాల్గొని దాసరి ఎల్లమ్మ పేరు ఖరారు చేయటంతో గ్రామంలో సంతోష వాతావరణం నెలకొంది.ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ దాసరి ఎల్లమ్మ మాట్లాడుతూ. తూర్పు గూడెంగ్రామం నాపై ఉంచిన నమ్మకాన్ని వామ్మోచేయనని అన్నారు.గ్రామ అభివృద్ధికి నిబద్ధతగా పనిచేస్తానని తెలిపారు. అదేవిధంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.దాసరి ఎల్లమ్మ ఏకగ్రీవ ఎన్నిక గ్రామ ప్రజాస్వామ్య విలువలకు ప్రతీకగా నిలిచిందన్నారు.గ్రామ అభివృద్ధి దిశగా ఈ నిర్ణయం మైలురాయిగా మారుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.




## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 3 ప్రభాతవార్త.**

మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్స వ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మరియు తల్లిదండ్రులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్స వం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఈఓ గోలి



శ్రీనివాస్, పిఎస్ బాలికల ప్రధానోపాధ్యాయులు వాణిశ్రీ, పిఎస్ బాయ్స్ ప్రధానోపాధ్యాయులు లీలావతి, మండల స్పెషల్ టీచర్ షాజహాన్, ఐ ఆర్ సి స్పెషల్ టీచర్ రజిని మరియు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, డిసెంబర్ 3ప్రభాతవార్త.**

పట్టణంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దివ్యాంగుల నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఆటల పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులు చాక్లెట్లు, అరటి పండ్లు అందించారు. మధ్యాహ్నం భోజనము ఏర్పాటు వేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ గురువారావు మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్స వ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విద్యాపరమైన



,అదేవిధంగా ఫిజియోథెరపీ , ఉపకరణాలు, భవిత కేంద్రం నుండి అందించేటటువంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యుపిఎస్ బంగారుగడ్డ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మారయ్య, జి.రమేష్ ఫిజియోథెరపిస్ట్, బి.రాజేంద్రప్రసాద్ ప్రత్యేక ఉపాధ్యాయులు, రామచంద్రు , యాదమ్మ, చంద్రహంస, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## తిరుమలగిరి మండలంలో 16 కు 4 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం.

**తిరుమలగిరి డిసెంబర్ 3 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని 16 గ్రామ పంచాయతీలకు స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న సందర్భంలో నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా జరిగాయి కోక్య నాయక్ తండ గ్రామపంచాయతీకి గూగుల్ ప్రేమ్ ప్రసాద్ కోటియా నాయక్ తండ కు భూక్య బుచ్చి నాయక్ సిద్ధి సముద్రం కు ధరావత్ సుజాత మొండి చింత తండా కు లావుడియా శ్రీలతలు సర్పంచులుగా ఏకగ్రీవంగా. ఎన్నిక అయ్యారు వీరికి రిటర్నింగ్ అధికారులు సర్పంచులుగా నియామక పత్రం అందజేశారు మిగతా 14 గ్రామాలలో 11న జరిగే ఎన్నికలలో బరిలో నిలబడ్డారు.



## ప్రజా సమస్యలపై పోరాడే వారిని గెలిపించండి

**త్రిపురారం,డిసెంబర్ 3. ప్రభాతవార్త:.**

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మహిళా ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీ బలపరిచిన ప్రజాసంఘాల అభ్యర్థి ధై ద జానకమ్మను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీ న్మనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ధైద జానకమ్మ చేపట్టిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ త్రిపురారం గ్రామ సర్పంచిగా సిపిఎం ప్రజా సంఘాలు బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి దయదా జానకమ్మ గెలుపు కొరకు అందరూ కృషి చేయాల న్నారు. కేరళ తరహా పంచాయతీ పాలన అందించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముందుంటామన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ధైద శ్రీను, గో గుల ఇ ద్దయ్య, వెంకన్న, ఎస్ కే జానీ,మధు తదితరులున్నారు

## ముగిసిన నామినేషన్ల స్క్రూట్ ని ప్రక్రియ



**త్రిపురారం. డిసెంబర్ 3. ప్రభాతవార్త:.**

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా గత నెల 30 నుండి ఈ నెల రెండు వరకు సర్పంచి వార్డు సభ్యుల పదవులకు సమర్పించిన నామినేషన్ల స్క్రూ ట్ ని ప్రక్రియ బుధవారం ముగిసినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మండలములోని 32 గ్రామపంచాయతీలలో నామినేషన్ ప్రక్రియ ముగిసే నాటికి మండలంలోని బడాయి గడ్డ సర్పంచ్ పదవి ఒకే నామినేషన్ దాఖలైనట్లు అదేవిధంగా మండలములోని 270 వార్డు సభ్యుల పదవులకు 47 వార్డులకు ఒక నామినేషన్ చొప్పున సమర్పించినట్లు తెలిపారు. మిగిలిన 31 సర్పంచ్, 223 వార్డు సభ్యుల పదవులకు ఈనెల 6న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని అనంతరం తుది పోరులో మిగిలిన అభ్యర్థులకు గుర్తులు కేటాయించనున్న ట్లు తెలిపారు.

## గుర్రంపోడు మండలంలో ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ

**గుర్రంపోడు,డిసెంబర్ 3 ప్రభాత వార్త :**

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గుర్రంపోడు మండలంలోని 38 సర్పంచ్ సర్పంచ్ స్థానాలకు 29, 314 వార్డు స్థానాలకు గాను 40 నామినేషన్లు దాఖలయినట్లు ఎంపీడీవో మహేష్ తెలిపారు.వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని నామినేషన్లు దాఖలు చేశారు. గుర్రంపోడు గ్రామపంచాయతీలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల యాదయ్య సర్పంచ్ స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు:

**ుగుర్రంపోడు, డిసెంబర్ 3 ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, శాంతిభద్రతలకు వివాదం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు అన్నారు. మండలంలోని నడి కూడా గ్రామంలో గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలక్షన్లలో భాగంగా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా హామీ ఇవ్వడం గానీ గొడవలు సృష్టించడం గాని , రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం గాని చేస్తేఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.నడికుడ గ్రామ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో గ్రామపంచాయతీ ఎలక్షన్లు జరుపుకోవాలని మరియు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎన్నికల కోడ్ నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గుర్రంపోడు ఎస్ఐ మధు హెచ్చరించారు.

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

**నూతనకల్.. డిసెంబర్ 03 ప్రభాతవార్త.**



. వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ తో పాటు ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు అవకాశం కల్పించాలని వికలాంగుల జిల్లా నాయకులు ఇమ్మారెడ్డి నవీన్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ వికలాంగుల దినోత్స వం సందర్భంగా వికలాంగులకు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ వికలాంగుల అందరూ మనోధైర్యంతో ముందుకు సాగాలని ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆసరా పింఛన్ 6000 కు పెంచకపోవడం బాధాకరమని ప్రతి ఒక్క దివాంగుడికి మోట్ట రైజుడ్ వెహికల్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## అంతర్జాతీయ వాలీబాల్ పోటీలకు గురుకుల విద్యార్థిని ఎంపిక

**తుంగతుర్తి . డిసెంబర్ 3. ప్రభాతవార్త.**



కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాలలో పదో తరగతి చదువుతున్న కే సింధు అంతర్జాతీయ వాలీబాల్ టీంకు కెప్టెన్ గా ఎంపికైంది. ఆమె ఇటీవల పూణేలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ జాతీయస్థాయి వాలీబాల్ ఆటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో ఆమె జాతీయస్థాయి వాలీబాల్ కెప్టెన్ గా ఎన్నికయింది. సింధూను అంతర్జాతీయ స్థాయిలో వాలిబాల్ ఆడేందుకు భారతదేశ వాలీబాల్ కెప్టెన్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కే సంధ్యారాణి, సిబ్బంది ఆమెను అభినందించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి



**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:**

హిందువులపై అనుచిత వాక్యాలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఫణింద్ర నాయుడు, రాష్ట్ర బిజెపి నాయకులు మన్మధ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ఆదేశానుసారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.హిందూ దేవుళ్ల పై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ వ్యాఖ్యలపై తెలంగాణలో కూడా హిందువులంతా ఏకం కావాల్సి న సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ ముమ్మాటికీ మజ్లిస్ పార్టీకి కొమ్ము కాసే పార్టీ అని మండిపడ్డారు. ముస్లిం అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ముస్లిం పార్టీ అని రేవంత్ రెడ్డి చెప్పడమే ఇందుకు నిదర్శనమన్నారు.ప్రతి ఎన్నికలోనూ హిందువుల ఓట్లు అభ్యర్థించే ఆయన, హిందూ దేవుళ్ళపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడ ఏమిటని ప్రశ్నించారు. వెంటనే రేవంత్ రెడ్డి, హిందువులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుక్మారావు, పాండురంగ చారి, సూర్యాపేట జిల్లా ఆఫీస్ సెక్రటరీ రవివర్మ రెడ్డి, వెంకన్న, జెల్లి గణేష్, గుడిసె వెంకన్న, పృధ్వి గౌడ్, లింగయ్య, కృష్ణయ్య, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ అభివృద్ధి పనులకు ఆకర్షితులైకాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త**

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నల్లమాలఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ సింగల్ విండో చైర్మన్ అనంత శ్రీనివాస్ గౌడ, కొంజేటి కరుణాకర్ల ఆధ్వర్యంలో 50 కుటుంబాలు బుధవారంనేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కి చేరగా కండువా కప్పి



ఆహ్వానించారు,ఈ సందర్భంగా చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ కల్లూరు గ్రామంలో కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలసాని మంజుల నుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని లక్ష్యంతో పార్టీలో చేరినట్లు వెల్లడించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చులకురి ప్రకాష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ చలసాని శ్రీనివాసరావు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుడిలో వెంకటేశ్వర్లుమాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు మాజీ వైస్ ఎంపీపీ చలసాని మాధవరావు,, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టయ్య మత్స్యశాఖ చైర్మన్ వీరయ్య మాజీ కౌన్సిలర్ నాగయ్య మాజీ గ్రంథాలయ చైర్మన్ కర్రి సూరిబాబు బుడిగ రోశయ్య మట్టయ్య హుస్సేన్ ఉప్పెల్లి రవి అనంత సైదులు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇషాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దత్తాత్రేయ స్వామి వార్ల ఊరేగింపు

**హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 03, ప్రభాతవార్త:**

దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా బుధవారం ఒకరోజు ముందుగా హుజూర్ నగర్ పట్ట ణంలో సాయిబాబా దత్తాత్రేయ స్వాముల ఊరేగింపు, రథయా త్ర, భిక్షాటన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా సాయిబాబా సేవ మందిరం అధ్యక్ష కార్యదర్శులు త్రిపుర మల్ల అంజయ్య, ఓరుగంటి నాగేశ్వరరావులు మాట్లా డుతూ గురువారం దత్త జయం తి సందర్భంగా పట్టణం లోని సాయిబాబా దేవాలయం లో ఆలయ ప్రధాన అర్చకులు శంకర చార్య శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సాయిబాబా దత్తాత్రేయ మూలమూర్తులకు పంచామృత అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తా మని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య భజన మండలి ఆధ్వర్యంలో సాయి నా మ సంకీర్తన, హారతి, అన్నదాన వితరణ, సాయంత్రం మహిళా భక్తులచే పూలాభిషేకం కార్యక్ర మాలు ఉంటాయని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్ర మం లో గౌరవ



అధ్యక్షులు గజ్జి ప్రభాకర్ ప్రభాకర్ తొడుపునూరి శేఖర్, కుకడపు రామ్మోహన్ రావు, ఆకుల రాము, కొత్త శ్రీనివాస రావు, గుండా రమేష్ బాబు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, మైలవ రపు నాగేశ్వరరావు దయాకర్ ఉపేందర్, అనంత రాములు, నాని, గణేష్, స్వామి, నోముల సీతారామయ్య, నాగలక్ష్మి, రాజ్య లక్ష్మి, వెంకటలక్ష్మి, కామేశ్వరమ్మ, సీత,లత తదితరులు పాల్గొన్నా రు

# అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయం..

**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 3 ,ప్రభాతవార్త..**

తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ



కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కొరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో తోట బిక్షం, తోట కోటేశ్వరరావు, చిల్ల అశోక్, శ్రీనివాసరావు, గోవిందరాజు, ప్రవీణ్, రాంప్రసాద్ తో పాటు దాదాపు 50 కుటుంబాలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, దొంగరి వెంకటేశ్వర్లు ,అరుణ్ కుమార్ దేశ్ముక్, గూడెపు శ్రీనివాస్ ,అజ్మతుల్లా, రబ్బాని, మోలానా, ఆదినారాయణ, జాన్ మియా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు 12, వార్డులకు 11 నామినేషన్లు దాఖలు

**నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త**

మండలంలో గ్రామపంచాయతీ మొదటిరోజు బుధవారం 19 గ్రామ పంచాయతీల గాను12 నామినేషన్లు, 168 వార్డులకు గాను 11 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎండిఓ సోమ సుందర్ రెడ్డి తెలిపారు

## బి ఆర్ ఎస్ యు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరిక..

**నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03**

డిసెంబర్ 03నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేడబోయిన రాంబాబు యాదవ్, న్ స్ యు ఐ నాయకుడు మేడబోయిన నాగరాజు యాదవ్ మరియు పలువురు సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ స్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నేడు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరరు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతీ ఒక్కరికీ భవిష్యత్ లో సముచిత స్థానం కలిపిస్తామని ఆయన తెలిపారు..

## తొలిరోజు 15 నామినేషన్లు దాఖలు

**హుజూర్ నగర్ రూరల్ , డిసెంబర్ 03 , ప్రభాతవార్త :**

పంచాయితీ ఎన్నికల్లో మండలంలోని 11 గ్రామ పంచాయితీలకు తొలిరోజు బుధవారం 14 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపిడీఓ దేవిరెడ్డి సుమంత్ రెడ్డి తెలిపారు.సర్పంచులకు 09, వార్డు సభ్యులకు 06 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. కాగా నామినేషన్ల స్వీకరణ కోసం 4 క్లస్టర్ గా విభజించి కేంద్రాలను ఏర్పాటు చేశారు .

## నామిపేషన్ల దాఖలు షురూ

**పాలకవీడు, నవంబర్ 3,ప్రభాతవార్త**

మండలంలో 22 గ్రామ పంచాయతీలకు 6 క్లస్టర్లు ఏర్పాటు చేశారు 1, పాలకవీడు, పరిధిలో పాలక వీడు, సజ్జాపురం,నాగిరెడ్డిగూడెం, హను మయ్య గూడెం,2, గుడుగుంట్ల పాలెం, పరిధిలో గుడుగుంట్లపాలెం ఎల్లాపురం, మూసిఒడ్డుసింగారం,3, బొత్తలపాలెం, పరిధిలో బొత్తలపాలెం, అలింగాపురం,బెట్టేతండా,4, జాన్ పహాడ్ పరిధిలో జాన్ పహాడ్, కోమటి కుంట, చెరువుతండా,5, గుండ్లపహాడ్ పరిధిలో గుండ్లపహాడ్, రాఘవ పురం, దేవ్లాతండా మిగడంపహాడ్, గుండెబోయినగూడెం, 6, మహంకాళీ గూడెం, క్లస్టర్ పరిధిలో మహంకాళిగూడెం, శూన్యపహాడ్ రావిపహాడ్ జాన్ పహాడ్ దర్గా క్లస్టర్లు గా ఏర్పాటు చేశారు. పాలకవీడు మండల వ్యాప్తంగా 13, మంది సర్పంచ్ అభ్యర్థులు 8 మంది వార్డు సభ్యులు నామినేషన్లు వేశారని యంపి డిఓ తెలిపారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అబ్జర్వర్ రవి

**నేరేడుచర్ల డిసెంబర్ 3 ప్రభాతవార్త**

సర్పంచ్ ఎన్నికల లో భాగంగా నేరేడుచర్ల మండలంలో దిర్శించర్ల, చిల్లేపల్లి లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను బుధవారం ఎన్నికల పరిశీలకుడు జి రవి పరిశీలించారు, ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, కేంద్రాలలో నామినేషన్ లప్రక్రియను పరిశీలించారు, ఆయన వెంట ఆర్ డి ఓ శ్రీనివాసులు,తహసిల్దార్ సురగి సైదులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, ఎంపీ ఓ నాగరాజు ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి



**గరిడేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :**

ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను, సిబ్బందిని జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ ఆదేశించారు. మండలంలోని పొనుగోడు, గరిడేపల్లి లోని పోలింగ్ స్టేషన్లను బుధవారం ఆయన పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని ఆయన సూచించారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. గరిడేపల్లి పోలింగ్ స్టేషన్లో సిబ్బందిని పెంచాలని ఆయన అధికారులను సూచించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు సహకరించాలని కోరారు. సందర్భంగా పోలింగ్ స్టేషన్లో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. గరిడేపల్లి లో నామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, గరిడేపల్లి ఎంపీడీవో సరోజ, తహసిల్దార్ స్రవంతి, ఎంపీఓ ఇబ్రహీం, ఏపీవో సురేష్, గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, జిపిఓ బిక్షం పాటు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు డిసెంబర్3 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోధా, భూలీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి, ప్రియానగర్కాలనీలో గల శ్రీకోదండరామస్వామి ఆలయాలలో బుధవారం సంధర్భముగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నళ్ళన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజ్ వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవనకుమారాచార్యులు మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు మండలంలో 6 నామినేషన్లు

**మేళ్ళచెరువు డిసెంబర్3 ప్రభాతవార్త:**

మండలంలో మంగళవారం 6 నామినేషన్లను అభ్యర్థులు అధికారులకు



అందజేసారు. హేమ్లాతండ సర్పంచ్ స్థానానికి 1 నామినేషన్, వార్డులకు 2 నామినేషన్లు, వేపలమాధారం వార్డులకు 1 నామినేషన్, రేవూరు సర్పంచ్ స్థానానికి 1 నామినేషన్, కందిబండ వార్డు సభ్యుల స్థానానికి 1 నామినేషన్ మొత్తం మీద సర్పంచ్ స్థానాలకు 2, వార్డుసభ్యుల స్థానాలకు 4 మొత్తం కలిపి 6 నామినేషన్లు వచ్చాయని అధికారులు తెలిపారు. మండలంలో 16 గ్రామపంచాయితీలు, 152 వార్డు స్థానాలు ఉన్నాయి. మంగళవారంరోజున నామినేషన్లు వేసేందుకు అభ్యర్థులు శ్రద్ధ చూపలేదు

# బీసీలకు 42 రిజర్వేషన్లు ఇవ్వాలిటిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న

**సూర్యాపేట టౌన్, డిసెంబర్ 03, (ప్రభాతవార్త):**

2028 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీల ప్రభుత్వం రావడం తధ్యమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో బుధవారం టిఆర్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 42!! బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీలోని రెడ్డిలే బీసీలకు దక్కకుండా కుట్రలు పన్నారని ఆరోపించారు. ఏడు దశాబ్దాలుగా దేశంలో, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తో గద్దెనెక్కి మోసం చేశారని విమర్శించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు నామినేషన్ వేయకుండా అగ్రకులాలు కుట్ర పన్నడం పిరికిపందల చర్య అని మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణ నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లారెడ్డి గూడెం, నాగార్జునసాగర్,ఇలాంటి పరిస్థితి అనేక ప్రాంతాల్లో ఉత్పన్నమవుతుందని బహుజనులు పదవులను అనుభవించవద్దని ప్రశ్నించారు. బహుజనులు చైతన్యవంతులు కాకపోతే తీవ్ర అన్యాయం



జరుగుతుందని ఆక్షేపించారు. పోరాడితే పోయేదేం లేదు బానిసంకెళ్ల తప్ప అనే నినాదంతో బహుజనుల అంత ఏకమై రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన జాతి బిడ్డల మనమే ఓట్లు వేసేలా ప్రజల్ని సంఘటిత పరిచి ఆ దిశగా కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పేదలకు భూమి పంపిణీ, విద్యా, వైద్యం, మైనార్టీలకు న్యాయం చేసేలా టిఆర్పీ పార్టీ మేనిఫెస్టో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ పాషా, నరసయ్య, ఆవుల అంజయ్య, ఇందిర, రజిత, సూపర్ సైదులు, కుంభం నాగరాజు, బొల్లె సైదులు,బొమ్మగాని సైదులు గౌడ్, లింగస్వామి గౌడ్, వల్లాల సైదులు, లింగాల సైదులు, బోడపట్ల మధు గౌడ్, జానకి రాములు, లింగరాజు, మల్లయ్య యాదవ్, కోల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాల పరిశీలన జాగ్రత్తగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిహోలియా**

**(తిరుమలగిరి సాగర్) డిసెంబర్03,(ప్రభాతవార్త) :**



నామినేషన్ పత్రాల పరిశీలన జాగ్రత్తగా నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు బుధవారం ఆమె తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.నామినేషన్ పత్రాలను పరిశీలిస్తూ ఎన్ని నామినేషన్లు వచ్చాయని ?ఎన్ని నామినేషన్లు రిజెక్ట్ చేయబడ్డాయని? అడిగి తెలుసుకున్నారు. తిరుమలగిరి క్లస్టర్ సర్పంచ్ 34 అభ్యర్థులు ఉండగా వార్డ్ 101 మంది అభ్యర్థులు ఉన్నారని ఆర్ ఓ జార్జీ వివరించారు అదేవిధంగా నామినేషన్ పత్రాలపై పూర్తిగా సంతకాలు ఉన్నాయా లేక అసంపూర్తిగా నింపారో చూసి నిష్పక్షపాతంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంటనే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, పంచాయతీ అధికారి వెంకటయ్య, తహసీల్దార్, అనీల్ ఎంపీడీవోబిక్షం రాజు ఏంఈఓ కే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

ప్రభుత్వం దివ్యాంగులకు హక్కులు మాత్రమే కాకుండా సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్స హించే విధంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావుతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో దివ్యాంగులు ఈ వేడుకలకు హాజరుకావడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు ప్రత్యేక అవకాశాలు, పథకాలు అందుబాటులో ఉంచినందున వాటిని వినియోగించి జీవితంలో ముందుకు సాగాలని సూచించారు.దివ్యాంగం అంటే శరీర లోపం మాత్రమేన ని,మనసు దృఢంగా, ఆత్మస్థైర్యం పెంపొందితే ఎలాంటి శిఖరాలైనా అధిరోహించవచ్చు నని అన్నారు. యూడిఐడి కార్డుల జారీ విషయంలో జిల్లా రాష్ట్రంలో 6వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. త్వరలో దివ్యాంగుల కోసం ప్రత్యేక మెగా క్యాంప్ నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని, అర్హులైన వారికి ట్రైసైకిళ్లు, బ్యాటరీ ఆపరేటెడ్ సైకిళ్లు అందజేస్తామని తెలిపారు.అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి మండలంలో దివ్యాంగుల పిల్లల కోసం ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక అవసరాలను తీర్చుతున్నారని చెప్పారు. ఆన్ లైన్ లో సర్టిఫికేట్‌కు దరఖాస్తు చేసిన వారందరికీ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో దివ్యాంగుల సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని జాబ్‌కార్డులు ఇస్తున్నామని చెప్పారు. జిల్లాలో 12,626 మంది దివ్యాంగులకు రూ. 5 కోట్లు 7 లక్షల పెన్షన్లు జమ చేసినట్లు తెలిపారు. అలాగే ఉపాధి హామీ కింద 24,251 పనిదినాలకు రూ. 72 లక్షలు వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. జిల్లాలో నిరంతరం సదరం క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కోసం ఆటల పోటీలు నిర్వహించగా, విజేతలకు కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. దివ్యాంగుల కమిటీ సభ్యులను కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపిడిజంగారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మైత్రేయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ పాండునాయక్, మెప్మా అధికారి రమేష్, సిడిపిఒలు, ఏపీఎంలు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, జిల్లా సమైక్య అధ్యక్షులు రేణుక, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**నడిగూడెం, డిసెంబర్ 3, ప్రభాతవా**

మండలంలోని బృందావన పురం భవిత కేంద్రం వద్ద వికలాంగుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సరళ అధ్యక్షత వహించారు .ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రఘు శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలో పాల్గొన్న దివ్యాంగులకు బహుమతులు ఆమె ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బృందావనపురం ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి మాట్లాడుతూ దివ్యాంగులను సమదృష్టితో చూడాలని సేవ చేయాలని తోటి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు సురేష్, అంగన్వాడి ఉపాధ్యాయులు స్వరూప సిబ్బంది సంధ్య ఉమా విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం, డిసెంబర్ 3, (ప్రభాతవార్త):**



మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు బుధవారం సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా కళాబృందం చే త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, మద్యం, మాంసానికి అమ్ముడుపోయి ఓటును అమ్ముకోకూడదని, నిజాయితీగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును యువతి యువకులు ఓటు హక్కును వినియోగించుకోవలనీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా,గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అర్హుడైన అభ్యర్థిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధి కోసం ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత రీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్. గంట బిక్షపతి. గద్దం ఉదయ్. పల్లెల రాము. మాగి శంకర్. పాక ఉపేందర్. మద్దిరాల మంజుల. కుందమల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. సిరిపంగి రాధ. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

**నడిగూడెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త:**



బృందావపురం సర్పంచ్ అభ్యర్థి పోటీలో సిపిఎం ఉంటుందని మండల ఆ పార్టీ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు . మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసులోబుధవారం జరిగిన బృందావనపురం శాఖ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా పోరాటాల్లో ముందుండి ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సిపిఎం పార్టీని గెలిపించాలని అన్నారు. పార్టీ బలంగా ఉన్న గ్రామాల్లో గట్టి పోటీ ఇస్తామన్నారు. పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, మండల కమిటీ సభ్యులు బొడ్డు వెంకట్ నారాయణ, శాఖా కార్యదర్శులు ముసుకు వీరస్వామి బొడ్డు సత్యనారాయణ, జమ్మి ఎల్లయ్య, నోసిన అంజి, ఖమ్మం పాటి నాగరాజు, కొండూరు వేల్పాద్రి, కాసాని రాంబాబు, కాసాని ఎంకన్న, బొడ్డు మహేష్, కాసాన్ శ్రీరాములు, సొంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు,
కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు,
ఆత్మకూర్ ఎస్

వార్త
సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

# అయ్యప్ప కృపతో ఘనవిజయం



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03

నిజమైన భక్తికి మెచ్చి అయ్యప్ప కచ్చితంగా విజయాలను కలుగజేస్తాడని సేవాదృక్పథం కలిగిన వారికి కరుణిస్తాడని నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి అన్నారు. బుధవారం నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జేరిపోతుల భరత్ ఆలయంలో ప్రతిరోజు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప, ఆంజనేయ స్వామి భక్తులకు మధ్యాహ్నం భోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి భరత్ దంపతులకు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు వేదాశిస్సులు అందించారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వారి కృప, కటాక్షాలు ఆయనకు ఎప్పుడు ఉంటాయని, గ్రామపంచాయతీ ప్రజలకు సేవ చేసేందుకు ఖచ్చితంగా గెలుపుకు స్వామివారి ఆశీస్సులు ఉంటాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో బూర్గు సంతోష్ పుల్లెంల శీను, గడ్డం అశోక్ రాపర్తి మోహన్, ఆంజనేయ అయ్యప్ప స్వామి మాల ధరలు పాల్గొన్నారు.

# బీ ఆర్ ఎస్ విజయ మొదలైంది...



. నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 0 3

నార్కట్‌పల్లి మండలంలోని శేరుబావిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బత్తుల అనంత రెడ్డి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. ఆయనని అభినందించి మాట్లాడారు. స్థానిక సంస్థ ఎన్నికలలో బీ ఆర్ ఎస్ పార్టీ ఘన విజయాన్ని రావడం షేర్ బాయ్ గూడెం సర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విజయానికి సూచకలని ఆయన అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అనంత రెడ్డి మరియు పాలకవర్గ సభ్యులకు ఆయన స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తమ ఏకగ్రీవ ఎన్నికకు పూర్తి సహాయ సహకారాలు అందించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. నూతన పాలకవర్గం సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ గారి నాయకత్వంలో, చిరుమర్తి లింగయ్య. మార్గనిర్దేశంలో గ్రామాభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం జి యు జాతీయ సేవా పథకం సమన్వయకర్తగా డా మారం వెంకటరమణారెడ్డి..

నార్కట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 0 3



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్గా బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల అధ్యాపకులు మారం వెంకటరమణారెడ్డిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి ఉత్తర్వులు జారీ చేశారు. రమణారెడ్డి ఏడాది కాలం పాటు సమన్వయకర్తగా వ్యవహరించనున్నారు. మంచి పనితీరుతో అద్భుతమైన మంచి ఫలితాలు రాబట్టిన మద్దిలేటి అనంతరం బాధ్యతలు చేపట్టబోతున్న రమణారెడ్డి తన అనుభవం, పరిచయాలతో మరిన్ని మెరుగైన ఫలితాలను సాధించాలని ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మరియు రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవిలు సూచించారు. ఈ సందర్భంగా రమణారెడ్డికి అధ్యాపకులు మరియు విద్యార్థులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

# డిండిలో 2వ విడత నామినేషన్లు ప్రారంభం



డిండి, డిసెంబర్ 3, ప్రభాతవార్త,

మండల కేంద్రంలోని బుధవారం రోజున గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని తాసిల్దార్ హనుమంత్ శ్రీనివాస్ గౌడ్ పరిశీలించారు. డిండి మండల వ్యాప్తంగా 10 నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం రోజున ఏర్పాటు చేశారు. 8 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ వేశారు. 13 మంది వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారని ఎంపీడీవో వెంకన్న తెలిపారు.

# మల్లారం సర్పంచిగా పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్

కట్టంగూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త



కట్టంగూర్ మండలంలోని మల్లారం గ్రామ సర్పంచ్ పదవిని బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. సర్పంచ్ అభ్యర్థులుగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పెద్ది నాగమణి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గాదగోని సుజాతతో పాటు వార్డు సభ్యులుగా 8 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం జరిగిన ఉప సంహరణలో సర్పంచ్ అభ్యర్థి గాదగోని సుజాతతో పాటు నలుగురు వార్డు సభ్యుల అభ్యర్థులు తమ నామినేషన్లను ఉప సంహరించుకున్నారు. దీంతో సర్పంచ్‌గా పెద్ది నాగమణిమల్లేశ్, వార్డు సభ్యులుగా దాసరి లింగయ్య, దాసరి కళమ్మ, పెద్ది మల్లేశ్, పెద్ది మంజుల ఏకగ్రీవమైనట్లు ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైన నాగమణిని నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా, బీఆర్ఎస్ నాయకులు పెద్ది బాలనర్సయ్యగౌడ్, గాదగోని మురళితో పాటు పార్టీ నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

# శ్రీపాద పుష్పమ్మను అభినందించిన తీన్మార్ మల్లన్న

కట్టంగూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త,



కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయతీకి సర్పంచ్ గా పోటీ చేస్తున్న శ్రీపాద పుష్పమ్మను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బుధవారం అభినందించారు. కట్టంగూరు గ్రామ అభివృద్ధి కోసం పుష్పమ్మను గెలిపించాలని, ఓటర్లు డబ్బులకు, మద్యానికి అమ్ముడుపోకుండా టిఆర్పి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి కట్టంగూర్ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న పిలుపునిచ్చారు. పలువురు తీన్మార్ మల్లన్నకు ఘనంగా స్వాగతం పలికారు

# గరిడేపల్లి లో సర్పంచ్ స్థానాలకు 26 నామినేషన్లు

గరిడేపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త :

గరిడేపల్లి మండలంలో 8 క్లస్టర్ల పరిధిలో బుధవారం 26 నామినేషన్లు సర్పంచ్ స్థానాలకు, 300 వార్డులకు 28 మంది నామినేషన్లు దాఖలు చేశారని ఎంపీడీవో సరోజ తెలిపారు. మండలంలో 33 గ్రామపంచాయతీల పరిధిలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా 8 క్లస్టర్లుగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మూడో విడత ఎన్నికలు సందర్భంగా బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైనట్లు తెలిపారు. 8 క్లస్టర్ల పరిధిలో 26 మంది సర్పంచి పదవికి పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు. మండలంలోని గానుగ బండలో 2, నామినేషన్లు కొత్తగూడెంలో 1, కాచవారిగూడెంలో 2, రేగులగడ్డ తండా లో 1, కొండాయిగూడెంలో 1, కల్మలచెరువులో 1, వెలిదండలో 1, రంగాపురంలో 2, అప్పన్నపేటలో 1, కుతుబ్బిషాపురం లో 1, పొనుగోడు లో 5, గడ్డిపల్లిలో 3, సర్వారంలో 1, లక్ష్మీపురంలో 1, కోదండరామపురంలో 2, లచ్చు తండాలో 1 నామినేషన్లు దాఖలాలు అయినట్లు ఆమె వివరించారు. ఈ సమావేశంలో ఎంపీఓ ఇబ్రహీం, గరిడేపల్లి కార్యదర్శి నాగేశ్వరరావు, ఆయా క్లస్టర్ల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ఉపసంహారణ రెండు గ్రామ పంచాయతీ సర్పంచుల ఏకగ్రీవం

కట్టంగూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త,

మొదటి విడత గ్రామ పంచాయతీల ఎన్నికలలో భాగంగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసింది. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో రెండు గ్రామ పంచాయతీల సర్పంచులు ఏకగ్రీవమయ్యాయి. మల్లారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పెద్దోనిబావికి బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది నాగమ్మ మల్లేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దుగినవెల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్లెబోయిన యాదయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 22 గ్రామ పంచాయతీల లో ఈనెల 11వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. ఈసందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన వీరిని పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించాలి



నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03

డిసెంబర్ 7 నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలపై స్పందించి సానుకూలమైన నిర్ణయాన్ని ప్రకటించాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు ముఖ్యమంత్రి కి లెటర్ ద్వారా విజ్ఞప్తి చేసినారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జనరల్ సెక్రటరీ నరేంద్రనాయక్ అధ్యక్షతన జరిగిన పార్ట్ టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు ఆరు నెలల జీతాలు అర్ధాకలి బ్రతుకులుగా మారిపోయినాయి కాబట్టి అర్హత కలిగిన పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేసే విషయంలోనూ పార్ట్ టైం అధ్యాపకులకి ప్రతి పీరియడ్ కి ఇస్తున్న రెమ్యూనరేషన్ ని 1500 రూపాయలకు పెంచే విషయంలో ముఖ్యమంత్రి ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా సానుకూలమైన ప్రకటన చేస్తారని ఆశిస్తున్నామని తెలియజేసినారు. అసోసియేషన్ సలహాదారులు డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 713 మంది పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్గ్రేడ్ చేసినా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా నెలకి 50వేల రూపాయల వేతనం ఇచ్చినా సంవత్సరానికి ప్రభుత్వంపై కేవలం 6 నుండి 9 కోట్ల రూపాయల అదనపు భారం మాత్రమే పడుతుంది కాబట్టి అధ్యాపకుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకూలమైన నిర్ణయం ప్రకటిస్తారని ఆశిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజి నాయక్, పైండ్ల కిరణ్, వెన్నంపల్లి విజయకుమార్, తాళ్లపల్లి సంజీవ్, బూర శ్రీధర్, సదానందం, నివాస్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నా

# వాలంటీర్స్ ని అభినందించిన డాక్టర్ మద్దిలేటి

నార్కెట్పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 03



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, జాతీయ సేవా పథకం తరఫున గుజరాత్ లోనీ హేమచంద్రదాచార్య నార్త్ గుజరాత్ యూనివర్సిటీ పటాన్ లో జరిగిన ప్రీ ఆర్డీ క్యాంపును విజయవంతంగా ముగించు కున్న ఉదయ్ లింగాల, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ యూనివర్సిటీ ఆనంద్ లో జరిగిన జాతీయ సమైక్యత శిబిరాన్ని విజయవంతంగా ముగించుకొని వచ్చిన తెలుగు డిపార్ట్మెంట్ కు చెందిన కాట్రావత్ గణేష్ లను విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మదిలేటి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ ప్రియ, ఆర్ట్స్ కళాశాల డీన్ ప్రొఫెసర్ అంజిరెడ్డి, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎం ఆనంద్, డాక్టర్ మహమ్మద్ షరీఫ్ లు అభినందించారు. ఉదయ్ త్వరలో జరిగే ఆర్ డి సెలక్షన్స్ కూడా వెళ్లే అవకాశం ఉన్నట్లు మదిలేటి తెలిపారు. అలాగే కాట్రావత్ గణేష్ 2025 సంవత్సరం గాను జాతీయ ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా ఎంపికై 26 జనవరి న గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి ద్రౌపతి మురుము చేతుల మీదుగా ఉత్తమ వాలంటీర్ అవార్డు అందుకోనున్నట్లు మద్దిలేటి తెలియజేశారు. ఈ సమావేశంలో యూనివర్సిటీలోని వివిధ కళాశాలల ప్రోగ్రాం అధికారులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## వైరా లో ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



వైరాటౌన్ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)

స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దివ్యాంగ బాల బాలికల తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూతకాని స్వప్న అధ్యక్షత వహించారు. జిల్లా సమగ్ర శిక్ష సి.యం.ఓ. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా సమగ్ర శిక్ష సి.ఎం.ఓ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగులకు అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సాధారణ విద్య, సహిత విద్య, ప్రత్యేక విద్య ల ఆవశ్యకత ను వివరించారు. అనంతరం దివ్యాంగ బాల బాలికలకు ఉపకరణాల పంపిణీ జరిగింది. వీల్ చైర్లు, రొలేటర్లు, వినికిడి యంత్రాలు గుర్తించబడిన పిల్లలకు ఉచితంగా అందించటం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం జరిగింది. మండలం లోని దివ్యాంగ బాలికలకు డాక్టర్ శ్వేత సహాయ సహకారాలతో శానిటరీ నాప్కిన్స్ అందించటం జరిగింది. జి.హెచ్.ఎస్. వైరా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.మాధవ రావు, హైస్కూల్ హెచ్.ఎమ్. మల్లీశ్వరి, ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రావణి, తాళ్లూరి రవికుమార్, వల్లంకొండ అజిత, ఫిజియో థెరపిస్ట్ జి. వసంత, ఉపాధ్యాయ బృందం, యం.ఆర్.సి. సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడి వృద్ధాశ్రమల్లో వృద్ధులకు అన్నదానం

వైరా రూరల్ డిసెంబర్ 3 (ప్రభాతవార్త )

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో ఉన్న వృద్ధుల విశ్వాస వసతి గృహం నందు వైరాకు చెందిన అనుమోలు క్లాత్ స్టోర్ అధినేత అనుమోలు శ్రీనివాసరావు ఉమాదేవి దంపతుల మనవరాలు దేవాన్షిత పుట్టినరోజు వృద్ధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగాపాప పుట్టినరోజు పురస్కరించుకొని ఆశ్రమంలో బుధవారం వృద్ధుల వసతి గృహం నందు 20 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారికి బెడ్ షీట్లను అందించారు. అనంతరం పుట్టినరోజు పురస్కరించుకొని ప్రాంగణంలో ఉన్న అజరయ్య మెమోరియల్ స్కూల్ పిల్లలకు బుక్స్ పెన్నులను అందించారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు దంపతులు మాట్లాడుతూ మా మనవరాలి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమల్లో వృద్ధులకు అన్నదానం నిర్వహించడం బెడ్ షీట్స్ ను పిల్లలకు కావలసిన మెటీరియల్ అందించటం ఎంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాన్షిత తల్లిదండ్రులు మోనిష్ రవళి సముద్రాల పూర్ణచంద్రరావు అన్నపూర్ణ సాయి రామ్ లక్ష్మి ఆశ్రమ బాధ్యురాలు కవిత తదితరులు పాల్గొన్నారు

## ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీసు కృషి



.పాలకవీడు, నవంబర్,3, ప్రభాతవార్త

పాలకీడు మండలంలో గుడుగుంట్లపాలెం, పాలకవీడు గ్రామాలలో నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నరసింహా ఐపిఎస్ పరిశీలించి మాట్లాడారు. మూడో విడతలో హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాలలో ఎన్నికలు జరగనున్నాయని వీటికి సంబంధించి నామినేషన్ కేంద్రాలను ఈరోజు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్, స్థానిక డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు ఎస్ఐ కోటేష్ లతో కలిసి పరిశీలించడం జరిగినది. ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులు ఎన్నికల సమయంలో ఎలాంటి అల్లర్లు గాని గొడవలు గాని సృష్టించమని హామీ తీసుకుంటూ 5 లక్షల వరకు ముందస్తు బైండోవర్ చేస్తున్నామని అన్నారు, బైండ్ ఓవర్ నిబంధనలో ఉల్లంఘిస్తే హామీ నగదును జప్తు చేస్తామని తెలిపారు. మూడు విడతల్లో 1500 మంది సిబ్బంది కల్పిస్తున్నామని తెలిపారు. మొదటి విడతల 47 సమస్యాత్మక గ్రామాలను, రెండవ విడతలో 65 సమస్యాత్మక గ్రామాలను, మూడవ విడతలు 58 సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని ప్రతి గ్రామంలో ప్రతిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

## ఎన్నికల నియమావళి పై అవగాహన కార్యక్రమం




పాలకవీడు, నవంబర్,3, ప్రభాతవార్త

పాలకవీడు మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ కు సంభందించి ఎన్నికల నియమాలు అమలులో భాగంగా పాలకీడు మండల పరిధిలోని శూన్య పహాడ్ గ్రామంలో పోలీసు, జిల్లా పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎన్నికల నియమావళి ఎన్నికల ప్రాముఖ్యతను గురించి ప్రజలకు అర్థమయ్యేలా పోలీసు కళాబృందం కళాకారులు ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలతో చైతన్యపరిచారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హుజూర్నగర్ సి ఐ చరమందరాజు మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, ఎన్నికల సమయంలో తగాదాలు పెట్టుకుంటే భవిష్యత్తులో సమస్యలు వస్తాయని వారికి వివరించారు. గ్రామాలు ఎన్నికల విషయంలో మంచి చరిత్రను కలిగి ఉండాలని సూచించారు. ప్రలోభాలకు గురి కావొద్దు అన్నారు. సోషల్ మీడియాలో ఇతర వ్యక్తుల పట్ల అనుచిత వ్యాఖ్యలు గానీ అనుచిత పోస్టులు గాని చేయవద్దని కోరారు. ఎన్నికల సమయంలో గ్రామంలో శాంతిభద్రతులకు విగాథం కలిగించకుండా ఎన్నికల నియమావళికి లోబడి ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం కలిగి ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, కోటేష్ పోలీస్ సిబ్బంది ప్రేమ్ కుమార్, నటరాజ్, పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, చారి, కృష్ణ, గురులింగం సత్యం గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాలుష్య నియంత్రణకు నియంత్రణకు పెద్దపీట.



మఠంపల్లి. డిసెంబర్ 03 ప్రభాతవార్త.

పరిశ్రమ లో కాలుష్య నియంత్రణకు తమ వంతు కృషి చేస్తున్నామని పరిశ్రమ విపి రమణమూర్తి అన్నారు బుధవారం స్థానిక సాగర్ సిమెంట్ పరిశ్రమలో 100 విద్యుత్తు, జీరో శాతం కాలుష్య తో నడిచే వోల్వా కంపెనీకి చెందిన ఎలక్ట్రిక్ వీల్ లోడర్ ను కంపెనీ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన రామానంద్ డీలర్ ద్వారా ఈ లోడర్ ను కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు ఈ లోడర్ 100 విద్యుత్ తో నడుస్తుందని జీరో శాతం కాలుష్యం ఉంటుందని తెలిపారు. పరిశ్రమలో కాలుష్య నియంత్రణ కోసం తగు చర్యలు తీసుకుంటున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో వోల్వా కంపెనీ ప్రతినిధులు భూషణ్, కార్తీక్ రామానంద్ పవర్ సిస్టం ప్రతినిధులు మూర్తి మణికంఠ కంపెనీ ప్రతినిధులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మఠంపల్లి మండలంలో సర్పంచ్ స్థానాలకు 24 నామినేషన్లు.

మఠంపల్లి. డిసెంబర్ 03 ప్రభాతవార్త .

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండల వ్యాప్తంగా బుధవారం నామినేషన్ల పర్వం ప్రారంభమైంది మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయతీలు ఉండగా 257 వార్డులు ఉన్నాయి 29 గ్రామపంచాయతీలను ఐదు క్లస్టర్లుగా విభజించి నామినేషన్లు స్వీకరించారు సర్పంచ్ స్థానాలకు 24 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 36 నామినేషన్లు నమోదైనట్లు ఎంపీడీవో జగదీష్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, డిసెంబర్ 3, ప్రభాతవార్త,



కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని శాసనసభ్యులు వేముల వీరేశం పిలుపు నిచ్చారు. బుధవారం కట్టంగూర్ లోని పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మండల కేంద్రం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బుచ్చాల నాగమ్మ వెంకన్న గౌడ్ ను గెలిపించాలని, కట్టంగూర్ లో అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటా అన్నారు. పార్టీ కార్యకర్తలు భేదాభిప్రాయాలు విడనాడి ఈ పది రోజులు సమిష్టిగా కష్టపడి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ ను, వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బుచ్చాల నాగమ్మ వెంకన్న గౌడ్, వార్డు సభ్యుల అభ్యర్థులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## .కొన్ని గ్రామాల్లో పంచాయలీలు ఏకగ్రీవం

నాంపల్లి, డిసెంబర్ 3, ప్రభాతవార్త,

నాంపల్లి మండలంలో 32 గ్రామపంచాయతీలకు డిసెంబర్ 11న జరగనున్న ఎన్నికలకు సంబంధించి బుధవారం మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉపసంహరణ గడువు ఉండగా బండ తిమ్మాపురం, ఫకీర్ పురం, నామా నాయక్ తండ, నేవిళ్ళగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవులకు, వార్డు సభ్యుల పదవులకు ఉపసంహరణ అనంతరం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే ఉండడంతో ఆయా గ్రామాలకు పాలకవర్గాల పదవులు ఏకగ్రీవం అయ్యాయి. బండ తిమ్మాపురం సర్పంచిగా తుమ్మల పల్లి రూప విష్ణువర్ధన్ రెడ్డి, ఫకీర్ పురం గ్రామపంచాయతీ సర్పంచిగా కల్లాల వెంకటరెడ్డి, నామా నాయక్ తండ సర్పంచ్ గా ఒడిత్య రాజేందర్, నెవిళ్ళగూడెం సర్పంచిగా ఏరెడ్ల నారాయణరెడ్డి ఏకగ్రీవం అయ్యారు. సర్పంచ్ పదవులు దక్కించుకున్న వారిలో అందరూ కాంగ్రెస్ సర్పంచులే. ఏకగ్రీవం ఆయన వాటిలో బి ఆర్ ఎస్ కు చోటు లభించలేదు. నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అపారమైన కృషి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వల్ల గ్రామాల అభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశంతో ఆయా గ్రామాల ప్రజలు ఏకగ్రీవ ఎన్నికలకు ఆమోద ముద్ర వేశారు.